
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 136112010000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 64 ది.12-5-2024 విజయవాడ ఆదివారం పేజీలు : 8 వెల : రూ.3/-


## జూన్ 1 వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం



**అమరావతి,మే 11 (వార్తాప్రభ) :** జూన్ 1వ తేదీ వరకు ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం ఉంటుందని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు రూ 269.28 కోట్లు నగదు, మద్యం, ఆభరణాలు సీజ్ చేశామన్నారు. మొత్తం 1,06,145 మంది పోలీసులు ఎన్నికల బందోబస్తులో పాల్గొంటున్నారన్నారు. మొత్తం 46,389 పోలింగ్ స్టేషన్లలో 12,438 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు.

# పిఠాపురంలో గెలిస్తే... వంగా గీతకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తా..

- ప్రకటించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి
- కాకినాడ జిల్లా పిఠాపురంలో వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరైన సీఎం జగన్
- దత్తపుత్రుడు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన వైనం
- కార్లను మార్చినట్టు భార్యలను మార్చే వ్యక్తి అంటూ విమర్శలు
- దత్తపుత్రుడు గెలిచినా పిఠాపురంలో ఉండడని వెల్లడి




**పిఠాపురం,మే 11 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా పిఠాపురంలో సీఎం జగన్ వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సభలో సీఎం జగన్ ప్రసంగిస్తూ, దత్తపుత్రుడు అంటూ ధ్వజమెత్తారు. మేనిఫెస్టోలో ఇచ్చింది అడ్డగోలు హామీలు అని తెలిసి కూడా, రైతన్నలను పొడవండి, పిల్లలను పొడవండి, అక్కచెల్లెమ్మలను పొడవండి, అవ్వాతాతలను పొడవండి అంటూ చంద్రబాబుకు దత్తపుత్రుడు కత్తి అందిస్తున్నాడని విమర్శించారు. ఇలాంటి మనిషి రేపొద్దున ఎమ్మెల్యే అయితే ఎవరికి న్యాయం చేస్తాడు? ఎవరికి మేలు చేస్తాడు? అని ప్రశ్నించారు. "ఈ దత్తపుత్రుడ్ని నా అక్కచెల్లెమ్మలు నమ్మే పరిస్థితి ఉంటుందా? ఐదేళ్లకోసారి కార్లను మార్చినట్టు భార్యలను మార్చే ఈ మనిషి గురించి అందరూ ఆలోచించాలి. ఒకసారి జరిగితే పొరపాటు... రెండోసారి జరిగితే గ్రహపాటు... అదే మూడోసారి, నాలుగోసారి జరిగితే అలవాటు కాదా?. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యే అయితే రేపు ఏ అక్కచెల్లెమ్మ అయినా పని నిమిత్తం దత్తపుత్రుడ్ని కలిసే పరిస్థితి ఉంటుందా? ఇలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి వద్దకు ఎవరైనా వెళ్లి ఏ మహిళ అయినా పని అడగ్గలరా? ఈ దత్తపుత్రుడి గురించి ఇంకో విషయం కూడా చెబుతున్నా. ఈ దత్తపుత్రుడికి ఓటేసి గెలిపిస్తే, అతడు పిఠాపురంలో ఉంటాడా? ఈ దత్తపుత్రుడికి ఈ మధ్యనే జలుబు చేస్తే హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఈ పెద్దమనిషికి ఇప్పటికే గాజువాక అయిపోయింది, ఇప్పటికే భీమవరం అయిపోయింది. ఇప్పుడు పిఠాపురం!. ఇలాంటి వ్యక్తికి ఓటేస్తే న్యాయం జరుగుతుందా? మరో పక్క నా తల్లి (వంగా గీత) ఇక్కడుంది. నా తల్లి లాంటిది, నా అక్క లాంటిది. మీ అందరికీ చెబుతున్నా... మా తల్లిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించండి... ఆమెను డిప్యూటీ సీఎంగా చేసి ఈ పిఠాపురానికి పంపిస్తా... ఇదే నా మాట చివరగా మరొక్క మాట. చంద్రబాబు ప్రలోభాలకు మీరెవరూ మోసపోవద్దు. ఐదేళ్లు మీ బిడ్డ పాలన చూశారు. ఏ నెలలో అమ్మ ఒడి ఇస్తాను, ఏ నెలలో రైతు భరోసా ఇస్తాను, ఏ నెలలో చేయూత ఇస్తాను అని క్యాలెండర్ ఇచ్చి మరీ అమలు చేశాను. చంద్రబాబు మాటలు నమ్మి వచ్చే ఐదేళ్లలో జరిగే మంచిని పోగొట్టుకోవద్దు. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలన్నా, అవ్వాతాతల పెన్షన్ ఇంటికే అందాలన్నా, నొక్కిన బటన్ల డబ్బులు మా అక్కచెల్లెమ్మలకు అందాలన్నా, పేదల భవిష్యత్ మారాలన్నా, పథకాలన్నీ కొనసాగాలన్నా, మన చదువులు, మన బడులు బాగుపడాలన్నా, మన వైద్యం, మన వ్యవసాయం మెరుగుపడాలన్నా, ఇవన్నీ జరగాలంటే ఫ్యాన్ గుర్తుకే మీరు ఓటేయాలి. ఫ్యాన్ గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలి. 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు... ఒక్కటి కూడా తగ్గేందుకు వీల్లేదు. అందరూ సిద్ధమేనా?" అంటూ సీఎం జగన్ ఆవేశపూరితంగా ప్రసంగించారు.

# జగన్ మూడుముక్కల తిక్కలోడు

- తొలి సంతకం మెగా డీఎస్సీపైనే
- వికలాంగులకు ప్రతి నెలా రూ.6 వేల పెన్షన్
- సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
- నాణ్యత లేని మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జగన్
- నరరూప రాక్షసులను కాదు...నడిపించే నాయకుడ్ని ఎన్నుకోండి
- నంద్యాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- భూమి మనది రా.. ఈ జగన్ ఎవడురా..అనే పాటను సభలో ప్రజలకు వినిపించిన చంద్రబాబు



**నంద్యాల,మే 11 (వార్తాప్రభ) :** టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతానని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరూ సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబర్ 9వ తారీఖు గుర్తొస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితే హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను. రాత్రి ఎవరో వచ్చి నేను ఉన్న బస్సు తలుపు కొట్టారు. ఎవరో దొంగలు వచ్చారనుకున్నా కానీ, దొంగ పోలీసులు వచ్చారు. తెల్లవారు జామున కిందకి వచ్చి ఎందుకొచ్చారయ్యా అని అడిగితే మిమ్మల్ని అరెస్టు చేయడానికి వచ్చాం అని చెప్పారు. నేను మాజీ ముఖ్యమంత్రిని ఎక్కడికి పారిపోను నన్ను అరెస్టు చేయాలంటే కారణం ఉండాలిగా. నోటీసు ఇవ్వాలి కదా ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వాలని అడిగాను దానికి వాళ్ల సమాధానం కారులో ఇస్తాం, సాయంత్రం ఇస్తామని చెప్పి నన్ను బలవంతంగా అరెస్టు చేసి అమరావతికి తీసుకెళ్లారు. ఆరోపణలు చెప్పకుండా అరెస్టు చేసే అధికారం పోలీసులకు ఉందా? ఇలా చేయడం అన్యాయమా కాదా? తప్పా కాదా? 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశాను. 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా పనిచేశాను. 30 ఏళ్లుగా పార్టీ నడిపాను. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాను. అలాంటి నన్నే మామూలుగా అరెస్టు చేశారంటే మీరు ఒక లెక్కా ఈ సైకో జగన్ కి. గత ఐదేళ్లు ఈ పరిపాలనలో ఇలాగే కొనసాగుతుంది. ఈ రోజు సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల సభలు పూర్తవుతాయి. రేపు ఆగితే ఎల్లుండు సైకో జగన్ ని ఇంటికి పంపే రోజు. సైకోని వదిలించుకోడానికి మీరందరూ సిద్ధమా అన్నారు.

**నన్ను చంపుతామని బెదిరించారు..** నా మీద ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా? జైల్లో నన్ను చంపుతామని బెదిరించారు అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వాళ్ల ఎవరి మెడకు వారు ఉరేసుకోవాల్సి వస్తుంది. నేనెప్పుడూ ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ ఆర్డర్ ని సక్రమంగా నడిపించాను. తిరుపతి దగ్గర 24 క్లేమోవర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆ రోజు నన్ను ఆ వెంకటేశ్వర స్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచే గెలిచి వచ్చిన నేను ఈ సైకో కి భయపడతానా అన్నారు.

**నా శ్వాస ఉన్నంత వరకూ మీకోసమే..** నా శ్వాస ఉన్నంత వరకు తెలుగు జాతికోసం, మీ బిడ్డల భవిష్యత్తుకోసం, పేదవాళ్ల కోసమే పనిచేస్తా. ఈ రోజు రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేసి సంక్షేమాన్ని అందించాలి. హైదరాబాద్ అంత అభివృద్ధి జరగడానికి కారణం ఎవరు? ఇప్పుడు అక్కడ ఐటీ ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్దంలాంటి నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే. మీరు వాడుతున్న సెల్ ఫోన్లు తీసుకొచ్చాను. సైకో జగన్ తనకి ఫోను లేదు, అడ్రస్ లేదని అబద్ధాలు చెప్తున్నాడు. అలాంటి వాడు మిమ్మల్ని ఆదరిస్తాడా. 2014 లో ఎన్నో ఇబ్బందులు వచ్చాయి. హైదరాబాద్ ని అభివృద్ధి చేశా కానీ, ఆరోజు రెండు రాష్ట్రాలుగా విడిపోవడం వల్ల చాలా బాధపడ్డాను మీరు కూడా భయపడ్డారు. నేను ఈ రాష్ట్రాన్ని బాగు చేస్తాననే నమ్మకం మాత్రం నాకు ఉందన్నారు.

**రాజధాని లేని రాష్ట్రం..** రాజధానిగా అమరావతిని ప్లాన్ చేశాను. హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకుని అమరావతిని రాజధానిగా చేయలనుకున్నా. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏదంటే మూడుముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలాడుతున్నాడు. జగన్ విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తాడంట ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి. మనకు రాజధాని లేకుండా నాశనం చేశాడు.

# పోలింగ్ నిర్వహణకు సన్నద్ధం: ముఖేశ్ కుమార్ మీనా



**అమరావతి,మే 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకల్లా ముగిసిందని ఎన్నికల కమిషనర్? ముఖేశ్? కుమార్ మీనా తెలిపారు. బయటి ప్రాంతాల వారు నియోజకవర్గం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించారు. 13న ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాష్ట్రంలోని అరకు, పాడేరు, రంపచోడవరంలో ఇప్పటికే ప్రచారం ముగిసిందన్నారు. పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగిసింది. మిగిలిన 169 నియోజక వర్గాల్లో ప్రచారం సాయంత్రం 6 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్?కుమార్? మీనా అన్నారు. బయటి ప్రాంతాలవాళ్లు నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలని ఆయన ఆదేశించారు. పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. రేపు సాయంత్రానికి సిబ్బంది పోలింగ్ బూత్‌లకు చేరుకుంటారని, ఎల్లుండి ఉదయం పోలింగ్ సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని, అసెంబ్లీ స్థానం పరిధిలోని ఓటరు ఎవరైనా పోలింగ్ ఏజెంట్‌గా ఉండవచ్చు అని సీఈఓ స్పష్టం చేశారు. పోలింగ్ రోజు 200 మీటర్ల దూరంలో ఉండి స్లిప్పులు పంపిణీ చేయవచ్చు అని, స్లిప్పులపై అభ్యర్థి పేరు, గుర్తు ఉండకూడదని ఆదేశించారు. తెల్లటి స్లిప్పులపై ఓటరు పేరు, సీరియల్ నెంబరు ఉండవచ్చని, ఓటర్లను వాహనాల్లో తీసుకురాకూడదు, తిరిగి తీసుకెళ్లకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ రోజు ప్రతి అభ్యర్థికీ మూడు వాహనాలు అనుమతిస్తారని, పోలింగ్ బూత్‌లోకి ఫోన్లు తీసుకెళ్లకూడదని తెలిపారు. పోలింగ్ రోజు ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లు, ఎస్పీలకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సీపీలతో సమీక్షించిన సీఈఓ పోలింగ్ ముందు చివరి 72 గంటల్లో చేయాల్సిన ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార కార్యక్రమాలు ముగియనున్నట్టు సీఈఓ తెలిపారు. 169 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు, అరకు పాడేరు, రంపచోడవరం నియోజక వర్గాల్లో సాయంత్రం 4 గంటలకు, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజక వర్గాల్లో సాయంత్రం 5 గంటలకే ప్రచారం ముగిసిందని స్పష్టం చేశారు. 13 తేదీ పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి రాష్ట్రంలో సైలెన్స్ పీరియడ్ అమలు అవుతుందని వెల్లడించారు. సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ ముగిసేంత వరకూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ 144 సెక్షన్ అమలు అవుతుందని వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రచారం ముగింపుతో పాటు లౌడ్ స్పీకర్లకూ అనుమతి లేదని సీఈఓ వెల్లడించారు. డ్రైడే కాలాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఉచితాలు, నగదు పంపిణీపై నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రచారాలు ముగిసిన వెంటనే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ నేతలు వెళ్లిపోవాలని స్పష్టం చేశారు.

# ప్రత్యర్థులకు చెక్ పెట్టిన ఎమ్మెల్యే కొడాలి నాని..

- విస్తృత పర్యటనలతో దుమ్ము రేపిన వైఎస్సార్సీపీ శ్రేణులు





> గుడివాడ నియోజకవర్గ ప్రజానీక ఆదరాభిమానాల మధ్య జయప్రదంగా ముగిసిన ఎంఎల్ఏ కొడాలి నాని ఎన్నికల ప్రచారం.. ఏ ప్రాంతానికి వెళ్ళిన వివిధ రూపాల్లో ఎమ్మెల్యే కొడాలి నానిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్న ప్రజానీకం.. కొడాలి నాని ఎన్నికల ప్రచారం దూకుడుతో పోటీ పడలేక పోయిన ప్రత్యర్థి పార్టీలు..

**గుడివాడ (నందివాడ),మే 11 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నాని సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారంతో జయప్రదంగా ముగిసింది. గత 45 రోజులుగా విరామం అనేది లేకుండా నియోజక వర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే కొడాలి నాని విస్తృతంగా పర్యటిస్తూ గడపగడప ప్రచారం చేశారు. నియోజకవర్గంలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన ప్రజానీకం వివిధ రూపాల్లో ఎమ్మెల్యే కొడాలి నానిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. చివరి రోజు నందివాడ మండలంలో జననీరాజనాల మధ్య ఎమ్మెల్యే నాని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరుగుతోందని ఈ సందర్భంగా కొడాలి నాని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి పేదలకు పెన్షన్లు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థను ఆపేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద దుష్ప్రచారం చేస్తున్నారని కొడాలి నాని మండిపడ్డారు. 2014లో కూటమి మేనిఫెస్టో పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేశారని.. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటున్నారనీ, ఆచరణ సాధ్యం కానీ మాయమాటలు నమ్మవద్దని నాని కోరారు. వాలంటీర్ వ్యవస్థ నిలబడాలన్నా, అవ్వతాతలకు ఇంటికే పెన్షన్ రావాలన్నా, అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు పడాలన్నా, పేదవాడి భవిష్యత్తు మారాలన్నా, విద్యా వైద్య రంగాలు బాగుపడాలన్నా.. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో జడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఎంపీపీ పెయ్యల ఆదాం, వైస్ ఎంపీపీలు కొప్పులు జయరాజు, పూడి సుధాకర్, ఏపీ టూరిజం డైరెక్టర్ నగుళ్ళ సత్యనారాయణ, కృష్ణాజిల్లా యువజన విభాగ అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కృష్ణాజిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షుడు మలిరెడ్డి రవి రెడ్డి, కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ కొండపల్లి రంగారెడ్డి, గుడివాడ నియోజకవర్గం బూత్ కమిటీ ప్రెసిడెంట్ బట్టిపాటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు గోవాడ నిర్మలకుమారి, వెన్న ప్రభావతి, గుజ్జుల చైతన్య జ్యోతి, పిట్ట విశ్రాంతమ్మ, గుత్తా సత్యనారాయణ (చిన్ని), సచివాలయ కన్వీనర్ చైర్మన్ దేశిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, సర్పంచ్ లు తార మరియమ్మ, తెన్నేటి భాస్కర్ రెడ్డి, కలపాల సుధారాణి, సరెళ్ల రత్నకుమారి, తప్పిట ధనలక్ష్మి, జాజుల జోస్నా దేవి, కర్నాటి సత్యనారాయణ, తెనాలి అనరుణకుమారి, వసంతల సత్యవతి, గూడపాటి రజిని, జొన్నపాడు, నందివాడ గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.




# పాలకులుగా నాయీ బ్రాహ్మణులు

● కార్పొరేషన్ డైరెక్టర్ కనకరావు



**పెడన,మే 11 (వార్తాప్రభ) :** నాయి బ్రాహ్మణులను చంద్రబాబు సేవకులుగా చూస్తే వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలకులుగా చూసి ఉన్నత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కా పురం కనకారావు అన్నారు పెడన నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం పెడన ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనకారావు మాట్లాడుతూ తడన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పల రాము ను ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు ను నాయి బ్రాహ్మణులంతా కలిసి గెలిపించుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు చంద్రబాబు దేవాలయాల్లోకి అడుగుపెడితే తోకలు కట్ చేస్తానని ఆనాడు అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయి బ్రాహ్మణులకు దేవాలయాలలో పాలకులుగా నియమించి ఉన్నత స్థానం కల్పించారని అన్నారు దేశములో ప్రసిద్ధి చెందిన దేవాలయము పెద్ద తిరుపతి దేవాలయములో డైరెక్టర్ గా నియమించి నాయి బ్రాహ్మణులకు ఉన్నత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు అటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ అంతా అండగా ఉంటారని పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న ఉప్పాల రాముకు పెడన బంటుమిల్లి కృత్తివెన్ను గూడూరు మండలాల నాయి బ్రాహ్మణులు మద్దతు ప్రకటించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాపురం కనకారావు కోరారు ఈ కార్యక్రమంలో పెడన పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలవరపు రామకృష్ణ ఉపాధ్యక్షులు పెరగటూరు సూరిబాబు కార్యదర్శి దాలిపర్తి లోకేశ్వరావు కృష్ణా జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ గౌరవ అధ్యక్షులు ప్రాకర్ల వేణుగోపాల్ బాబు పమిడిముక్కల సర్పంచ్ ఆముదలపల్లి సుబ్రహ్మణ్యం నిడుమోలు ఏసుబాబు జిల్లా యువజన నాయకుడు మునంగి కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ గణపతి రావు ప్రాకర్ల శివ బయ్యవరపు దుర్గాప్రసాద్ వందలాది మంది నాయి బ్రాహ్మణ సంఘీలు తదితరులు పాల్గొన్నారు

# నా తండ్రి నీ, వల్లభనేని వంశీ కలవడం శుభ పరిణామం - డాక్టర్ దుట్టా సీతారామలక్ష్మి



**గన్నవరం,మే 11 (వార్తాప్రభ) :** మా తండ్రి డాక్టర్ రామచంద్ర రావు గారిని శనివారం వైసీపీ అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ ఈరోజు మా నివాసంలో కలవడం శుభ పరిణామం అని, వారి కుమార్తె జడ్పిటిసి సభ్యురాలు డాక్టర్ దూట్టా సీతారామలక్ష్మి అన్నారు. గతంలో వారు ఇరువురు మధ్య చిన్న చిన్న మనస్పర్ధలు ఉండటం వాస్తవమేనని, కానీ ఇప్పుడు ఆ మనస్పర్ధలు అనేవి లేవని తెలిసి చెప్పేశారు. ప్రతి పార్టీలోనూ చిన్న చిన్న మనస్పర్ధలు ఉండటం అనేది సహజమని అలాగే మాకు కూడా గతంలో ఉన్నాయి గాని ప్రస్తుతం లేవన్నారు...కానీ కొందరు వ్యక్తులు వల్లభనేని వంశీకి, దుట్టా రామచంద్ర సపోర్ట్ చేయట్లేదని సోషల్ మీడియా వేదిక కొన్ని పోస్టులు పెడుతున్నారు వాటిలన్నిటిని పరిగణంలోకి తీసుకోవద్దని అన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని వైసీపీ కుటుంబ సభ్యులందరూ సమన్వయం పాటించి రాబోయే రెండు రోజుల్లో మచిలీపట్నం పార్లమెంటరీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును అలానే గన్నవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ను గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ కార్యకర్తలు ఓటు వేయటమే కాకుండా ఇంకా అనేక మందితో ఓట్లు వేయించి ఇరువురు అభ్యర్థులను గొప్ప మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈరోజు తన తండ్రి డాక్టర్ దుట్టా రామచంద్ర రావు, వల్లభనేని వంశీ ని గన్నవరంలో అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆశీర్వదించి బెస్ట్ ఆఫ్ లక్ చెప్పడం జరిగిందని అన్నారు.ఏది ఏమైనా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ని గన్నవరంలో వల్లభనేని వంశీ మోహన్ ని గెలిపించడమే మన ముందున్న ధ్యేయం అన్నారు...

# పెడన పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా పోలవరపు రామకృష్ణ



**పెడన,మే 11 (వార్తాప్రభ) :** పెడన లోశనివారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాల్క పురం కనకారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పెడన 17వ వార్డుకు చెందిన పోలవరపు రామకృష్ణను పెడన పట్టణ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమించారు ఉపాధ్యక్షులుగా ఉప అధ్యక్షులుగా తరగటూరు సూరిబాబు కార్యదర్శిగా దాలిపర్తి లోకేశ్వరావు లను ఎన్నుకోవడం జరిగింది నూతనంగా నియమితులైన రామకృష్ణ సూరిబాబులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము అభినందనలు తెలియజేశారు నాయి బ్రాహ్మణులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారని మీ సహాయ సహకారాలు మీ దీవెనలు జగన్మోహన్ రెడ్డికి అందించాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పల రాము నాయి బ్రాహ్మణ సంఘీలను కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ గౌరవ అధ్యక్షులు ప్రాకర్ల వేణుగోపాల్ బాబు పమిడిముక్కల సర్పంచ్ ఆముదలపల్లి సుబ్రహ్మణ్యం నిడుమోలు ఏసుబాబు జిల్లా యువజన నాయకుడు మునంగి కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి నరసింహ గణపతి రావు ప్రాకర్ల శివ బయ్యవరపు దుర్గాప్రసాద్ వందలాది మంది నాయి బ్రాహ్మణ సంఘీలు తదితరులు పాల్గొన్నారు

# జగన్ వేధింపులతో పక్కరాష్ట్రాలకు పరిశ్రమల పరార్!

● తిరుపతి రోడ్ షోలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**తిరుపతి,మే 11 (వార్తాప్రభ) :** 2019లో రాయలసీమ మీ బిడ్డనంటూ వచ్చి ముద్దులు పెట్టారు, అందరం మోసపోయాం. రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ జగన్. రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదు. ఆయన అధికారంలోకి వచ్చాక కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరుపతిలో కూటమి ఆధ్వర్యాన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాతో కలిసి యువనేత రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తిరుపతి అంటే అమర్ రాజా, అమర్ రాజా అంటే తిరుపతి. అలాంటి కంపెనీపై వేధింపులకు పాల్పడ్డారు.

# మరోసారి ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు ● సెంట్రల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో



**విజయవాడ, మే 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, జూన్ రెండో వారంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున శనివారం మల్లాది విష్ణు ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. వెలంపల్లి శ్రీనివాసరావు గెలుపును కాంక్షిస్తూ.. దుర్గాపురం నుంచి ప్రారంభమైన ర్యాలీ మారుతీ నగర్, మాచవరం, గిరిపురం, సత్యనారాయణపురం మీదుగా అయోధ్యనగర్ వరకు సాగింది. కార్యక్రమానికి వందలాదిగా జనం, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జై జగన్ – జైజై జగన్ నినాదాలతో వీధులన్నీ హోరెత్తాయి. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. విశ్వసనీయతకు, సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని విధాలా ప్రజలకు అండగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి ప్రజలందరూ అభిమానాన్ని చాటుకొని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. సాధ్యం కాని హామీలు, అబద్ధపు మేనిఫెస్టోలతో నిత్యం ప్రజలను మోసం చేసే దగాకోరుల కూటమికి ఓటు వేసి మోసపోకుండా ప్రజలందరూ విజ్ఞతతో ఓటు వేయాలన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే మేనిఫెస్టోను మాయం చేసి ప్రస్తుతమున్న సంక్షేమ పథకాలన్నీ అడ్రస్ లేకుండా చేస్తారని ఆరోపించారు. కానీ మొట్టమొదటిసారిగా మేనిఫెస్టోకు అర్థం చెబుతూ.. అందులో 99.4 శాతం హామీలను సీఎం జగన్ నెరవేర్చాలని మల్లాది విష్ణు తెలిపారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో ఇచ్చిన ప్రతీ హామీని అధికారంలో రాగానే నెరవేర్చి.. 130 సార్లు బటన్ నొక్కారన్నారు. ప్రతి సామాజిక వర్గానికి, ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అందేలా పాలన సాగించారన్నారు. దేశ చరిత్రలోనే ప్రభుత్వ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు నేరుగా 2 లక్షల 70 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని చెప్పుకొచ్చారు. యువతకు ఏకంగా 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు వివరించారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన రోజులు తెలుగుదేశం హయాంలో చూస్తే.. మేనిఫెస్టోకు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కనుక సంక్షేమ పథకాలన్నీ కొనసాగేలా సీఎం జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి మరోసారి వైసీపీ జెండా ఎగురవేయడానికి ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ పైన కూటమి నేతలు చేస్తున్న ముప్పేట దాడిని తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రికి మహిళల పూర్తి మద్దతు ఉందని, వారి సహకారంతోనే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో జరగబోయే సంగ్రామంలో విశ్వసనీయతకు, సంక్షేమానికి పెద్దపీట వేసే వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపీగా కేశినేని నానికి, ఎమ్మెల్యేగా వెలంపల్లి శ్రీనివాస్ కి తిరుగులేని మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ పూనూరు గౌతమ్ రెడ్డి, వెలంపల్లి సోదరుడు వెలంపల్లి రాఘవ, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, డివిజన్ కోఆర్డినేటర్లు, ఇంఛార్జులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు




**కాకినాడ,మే 11 (వార్తాప్రభ) :** బాటసారుల దాహార్తిని తీర్చేందుకు హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వినూత్నంగా గ్లూకోజ్ డ్రింకులను అందించడం అభినందనీయం అని సామాజికవేత్త పట్టాభి పేర్కొన్నారు కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్లో హరీష్ చారిటబుల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యం ఏర్పాటు చేసిన చలివేంద్రం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ట్రస్టు చైర్మన్ తలాటం హరీష్ అధ్యక్షత వహించగా సామాజిక వేత్త పట్టాభి, కోటయ్య స్వీట్స్ అధినేత రామ్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. చలివేంద్రంలో తొలిరోజు గ్లూకోజ్ డ్రింక్ ను పంపిణి చేసారు. సుమారు 1000 కి పైగా గ్లూకోజ్ గ్లాసులు పంపిణీ చేశారు. బాటసారులు ఆటో డ్రైవర్లు, జీజీహెచ్ వద్ద నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ట్రస్టు పంపిణీ చేసిన గ్లూకోజ్ ను తీసుకుని సేదతీరారు. ఈ సందర్భంగా సామాజికవేత్త పట్టాభి, ట్రస్ట్ చైర్మన్ తలాటం హరీష్లు మాట్లా డుతూ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు జూన్ 15వ తేదీ వరకు ప్రతిరోజు వివిద రకాల పానియాలను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ, రాజేష్, కోటయ్య రామ్ కుమార్, కృష్ణమోహన్, ట్రస్ట్ సభ్యుడు వీరబాబు శ్రీను, విజయ్, గోలిరాజా, రెల్లి సంక్షేమ సంఘం నాయకులు దుర్గా నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డికి ఎదురు లేదు వైసీపీ కి తిరుగులేదు

● ముదిరాజ్ మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు ధీమా



**పెడన,మే 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెడన నియోజవర్గంలో సుడిగాలి పర్యటన జరిగింది.ముదిరాజ్ పల్లెల్లో తిరుగుతున్న తరుణంలో తుమ్మా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర గా ఉన్నప్పుడు ఆ ప్రియతమ నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముదిరాజులను గుర్తించి బీసీ డీ నుండి బీసీ ఏ కి న్యాయం చేసేదాని కొరకు ముందుకెళ్తే కొంతమంది విద్రోహ శక్తులు సుప్రీంకోర్టుకు పోయి స్టే తీసుకొచ్చినారు అప్పటినుంచి ఇప్పటివరకు ముదిరాజులకి న్యాయం జరిగిన దాఖలాలు లేవు మల్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముదిరాజులను గుర్తించి మనకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తే మనకు ప్రత్యేకంగా ముదిరాజు కార్పొరేషన్ చైర్మన్ .బీసీ కమిషన్ లో ముదిరాజులకి ప్రత్యేక స్థానం కల్పించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముదిరాజులపై జగన్మోహన్ రెడ్డి ఎంత ఆదరణ అభిమానం ఉంది అనేది గర్వంగా మనం చెప్పుకోవాలి ముదిరాజుల అందరూ అర్థం చేసుకోవాలి ఎన్నికలు వచ్చినప్పుడల్లా అన్ని పార్టీల వారికి ముదిరాజులు గుర్తుకొస్తారు ఆంధ్రప్రదేశ్ లో ముదిరాజులని ఓటు బ్యాంకు గా వాడుకునే దాని కొరకు ఎన్నో ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు ముదిరాజులందరూ గుర్తుంచుకోవలసిన సమయం వచ్చింది. పెడన నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మనందరి వాడు ముదిరాజుల విషయంలో ముందు ఉండి నేను ఉన్నాను అని నడిపించే ఉప్పాల రాంప్రసాద్ కుమారుడు ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది పెడన లో ఉప్పాల రాము ముదిరాజుల పట్ల చూపిస్తున్న ఆ ఆదరణ అభిమానం గ్రామ గ్రామాన తిరుగుతూ ఉంటే చాలా సంతోషంగా అనిపిస్తుంది అన్నారు తుమ్మా. డాక్టర్ బూదాల విజయ్ కుమార్ ప్రముఖ సామాజిక కార్యకర్త వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి డాక్టర్ బూదాల సుజాత మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా 99% శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కులాలకు మతాలకు ప్రాంతాలకు పార్టీలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కొల్లా ఏడుకొండలు ముదిరాజ్ సర్పంచులు ఎంపిటీసీలు వార్డ్ మెంబర్లు సంఘ పెద్దలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నువ్వ × నేనా సై అంటే సై సై




**విస్సన్నపేట,మే 11 (వార్తాప్రభ) :** పువ్వుల తోటలో పుష్పాలు ఎన్ని పూసిన ఆ దేవుడు ఇష్టపడి అందుకునే పుష్పం ఒకే ఒక్కటి అన్నట్లు రాబోయే ఎన్నికలలో ప్రధాన పార్టీలలో ఒకవైపు జనసేన టిడిపి బిజెపి కూటమి మరోవైపు వైసిపి మాత్రమే నువ్వా నేనా అన్నట్లు సై అంటే సై అన్న విజయం ఒకరిదే ఉంటుందన్న విషయం సర్వత్రా తెలిసిందే. సూపర్ 6 పథకాలతో టిడిపి ప్రజలలోకి వెళితే అధికార వైసిపి ఎన్నికల ముందు 20 19 సంవత్సరంలో మేనిఫెస్టో ద్వారా చేసిన వాగ్దానాలు తాము అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు తాము 99% అన్ని హామీలను అమలు చేసినట్లు చెప్పడం జరుగుతుంది. ప్రతిపక్ష కూటమి నాయకులు ఇసుక దోపిడీ, నకిలీ మద్యం అమ్మకాలు ప్రస్తుత ప్రభుత్వం చేస్తుందని ఆరోపిస్తూ సైకో పాలన పోవాలని బాబు వస్తేనే జాబు వస్తుందని జాబు వచ్చేవరకు ప్రతి నెల 3000 రూపాయలు అందిస్తామని ప్రచారం చేసుకుంటున్నారు. తెలుగింటి ఆడపడుచులకు ఉచిత బస్సు సర్వీస్, పింఛన్ 4000 అదనంగా జరిగిపోతున్న మూడు నెలలు కలిపి అధికారంలో రాగానే తాము మొదటి నెలలో ఎడువేలు ఇస్తామని వికలాంగులకు 6000 రూపాయల రూపాయలతో పాటు అదే విధంగా పింఛన్ అందిస్తామని తమ మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెల నెల 1500 రూపాయలు జమ చేస్తామని మూడు గ్యాస్ సిలిండర్ ఉచితంగా సంవత్సరానికి ఇస్తామని హామీల పరంపర తెలియజేయడం వింటూనే ఉన్నాం.మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రథసారథి వైఎస్ జగన్మోహన రెడ్డి తాను చేయగలిగింది తన మేనిఫెస్టో ద్వారా చెప్పానని గోరంతలు కొండాంతలు చేసి తాను చెప్పనని గతంలో తాను చెప్పింది చేశానని కులమత రాజకీయాలకతీతంగా తాను ప్రతి ఇంటికి అర్హతను బట్టి ప్రభుత్వపరంగా అన్ని పథకాలు అందించడం జరిగిందని చెప్పడం తెలిసిందే. పోటా పోటీగా కూటమి మేనిఫెస్టోకు దీటుగా వైసీపీ మేనిఫెస్టో ఉంటుంది అని అనుకున్న వారికి నిరాశే మిగిలింది అని చెప్పాలి. రాష్ట్రంలో ఎన్ని జాతీయ ప్రాంతీయ రాజకీయ పార్టీలు పోటీపడిన ముఖ్యమంత్రి పీఠం నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ల మధ్య మాత్రమే ఉంటున్నది అనేది జగమెరిగిన సత్యమే. తాను చేసిన వాగ్దానాలు ప్రకారం నేను పథకాలు అందించానని నన్ను నమ్మితే నాకు ఓటేయండి అంటూ మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం నన్ను గెలిపించండి చంద్రబాబును గెలిపిస్తే చంద్రముఖి ఓటు వేసినట్లే అని తాను అందించే పథకాలు ఏవి ఉండవని ఆయన తెలియజేయడం జరిగింది.ఏ రాజకీయ పార్టీకి చెందినవారు ఆ రాజకీయ పార్టీకి సంబంధించి అభిమానులుగా తమ ఓటు బ్యాంకు ను సిద్ధం చేసుకున్న తటస్థంగా ఉన్న ఓటు బ్యాంకు పోల్ మేనేజ్మెంట్ లో అనుభవం కలిగిన రాజకీయ మేధావుల సారథ్యంలో గెలుపు ఎవరిది అనేది తటస్థ ఓటర్ దేవుళ్ళ ఆశీస్సులతో ముడిపడి ఉన్నట్లు ప్రత్యక్షంగా కనబడుతుంది. వైసిపి వ్యతిరేక ఓటు బ్యాంకు చీలకుండ చూడాలనుకున్న లక్ష్యం నెరవేరే పరిస్థితి మాత్రం లేదని కాంగ్రెస్ ,బీఎస్ పి జాతీయ పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పలుచోట్ల పోటీలో ఉన్నారని వారు అధికార ప్రతిపక్ష కూటమి రాజకీయ పార్టీల ఓటు బ్యాంకును కూడా గండి పెట్టేందుకు సుదీర్ఘకాలంగా ప్రతిపక్ష కూటమి ఏర్పడక ముందు నుండే చాప క్రింద నీరులా తమ ప్రయత్నాలు తాము చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓటు బ్యాంకు ఒడిసిపట్టే లక్ష్యంగా అన్ని రాజకీయ పార్టీలు తమ సానుభూతి పరుల కుటుంబాలకు చెందిన పలు రాష్ట్రాలలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్లను ఫార్మసిస్టులను సాఫ్ట్వేర్లను హార్డ్వేర్లను తదితర రంగాలలో ఉన్న వారిని ఓటు వేసేందుకు రావలసిందిగా విజ్ఞప్తులు చేసినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతోంది.

# జడ్పీ వైస్ చైర్మన్ పుష్పవతి ఆధ్వర్యంలో సొంత గూటికి చేరిన టిడిపి నాయకులు



**నందవరం,మే 11 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన నందవరం గ్రామంలో టిడిపి వార్డ్ మెంబర్ చిన్న భీమన్న,టిడిపి కార్యకర్తలు అంజి,పరశు రాముడు,గోపాల్ లు శుక్రవారం వైసీపీలో చేరారు.అయితే ఒక్కరోజులోనే మరలా మనసు మార్చుకుని శనివారం తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పావతి సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరారు.పార్టీలో చేరిన వారు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పుష్పావతికి పూలమాలవేసి,శాలువాతో సత్కరించారు.అనంతరం పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి తన కార్యకర్తలను సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రెహమాన్, వీరేష్ ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బటన నొక్కి అలిసిపోయిన జగనకు సెలవిద్దాం





**నందిగామ,మే 11 (వార్తాప్రభ) :** బటన నొక్కి నొక్కి అలిసిపోయిన సీఎం జగన్మోహనరెడ్డికి ఇక సెలవు ఇద్దామని రాష్ట్ర ప్రజలకు టీడీపీ నాయకుడు వంగవీటి రాధా పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం లో శనివారం ఆయన పర్యటించారు. నందిగామ నియోజకవర్గ టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్డీయే కూటమి నేతలతో కలిసి వంగవీటి రాధా నందిగామ పట్టణంలో రైతుపేట పార్టీ కార్యాలయం నుండి రైతుపేట, సీఎం రోడ్డు, గాంధీ సెంటర్, పాత బస్టాండ్ మీదుగా అనాసాగరం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైసీపీ రాష్ట్ర ప్రజలను కులాలు, మతాలవారీగా విడ గొట్టిందని ఆరోపించారు. కాపులందరూ కలిసికట్టుగా ఉన్నామని నిరూపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ఎన్నికల్లో ఇచ్చే తీర్పు భావితరాలకు ఉజ్వల భవిష్యత్తునిస్తుందన్నారు. నందిగామ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్యను గెలిపించాలని కోరారు. ఇప్పటికే కూటమి అభ్యర్థుల విజయం పక్కా అన్నారు. చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యమన్నారు.

# బి జె కే హైస్కూల్ పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమాలు



**పెడన,మే 11 (వార్తాప్రభ) :** భట్టా జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థులందరూ ఒక సంఘంగా ఏర్పడి గత కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు చందన నారాయణరావు అన్నారు పదవ తరగతిలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అత్యధిక మార్కులు సాధించిన కురుమ సాత్విక వార్త అన్నపూర్ణాదేవి పిచ్చుక హారిక భూసం జయభాషిత నల్ల మోహన దుర్గ మణికంఠ లకు అదే స్కూల్లో 1975.. 76 టెన్త్ క్లాస్ లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సంఘ నాయకులు కొల్లూరి నాగభూషణం సిద్ధినేని భాస్కరరావు రవీంద్ర ప్రసాద్ మల్లయ్య రాధాకృష్ణులు పట్నంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో 3000 రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు మెడల్స్ అందజేశారు అంతేగాక విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను సన్మానించారు ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాట వేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అంతేగాక తల్లిదండ్రులకు ఊరుకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు

# మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం చేద్దాం

● మండల వైసీపీ నాయకులు శివారెడ్డి గౌడ్



**నందవరం,మే 11 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం గ్రామంలో ఇంటింటా ప్రచారంలో మండల వైసీపీ నాయకులు శివారెడ్డి గౌడ్ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి ఓటేయండి అని మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ అన్నారు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి నీ సీఎం చేసుకుందామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎల్లయ్య గౌడ్ ఆదాము బిజీ పంపెయ్య గౌడ్ డీలర్లు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కోసం ఆలోచించే మనస్తత్వంను గెలిపించండి!!

- మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెసుకు బుద్ధి చెప్పండి
- ఏ ఒక్కరు బాధపడని పాలన అందించిన మహానేత కేసీఆర్
- సంక్షేమం, అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యండి
- కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజల కోసం ఆలోచించే మనస్తత్వంను గెలిపించండి అని అన్నారు మాజీ మంత్రి, పెద్దపల్లి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్. ఈ మేరకు శనివారం గోదావరిఖని అంబేద్కర్ తీన్ రాస్తా నుంచి ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భం గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కొప్పుల ఈశ్వర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు మాట్లాడుతూ...... మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెసుకు బుద్ధి చెప్పండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఒక్కరు బాధపడని పాలన అందించిన మహానేత కేసిఆర్ అని కితాబునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధి, పంట పొలాలు పచ్చగా కళకళలాడాలంటే, ఎండాకాలంలో సైతం చెరువులు మత్తళ్లు తొక్కాలంటే, కులవృత్తుల ప్రజలు అభివృద్ధి చెందాలంటే, మహిళల సాధికారత కావాలంటే కారు గుర్తుకు ఓటెయ్యండి అని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# దేశ భవిష్యత్తు కోసం ఓటు వేయండి!!

- గిఫ్టులు కాదు ముఖ్యం.. బాధ్యత ముఖ్యం
- 13వ తేదీన ఓటు కచ్చితంగా వేయండి
- ప్రతాప్ రాజ్ మల్లిపూడి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** దేశ భవిష్యత్తు కోసం ఓటు వేయండి అని ఓటర్లకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు ప్రతాప్ రాజ్ మల్లిపూడి. మే 13వ తేదీ సోమవారం నాటి పార్లమెంటు ఎన్నికలలో ఓటును కచ్చితంగా వినియోగించుకోవాలని కోరారు. గిఫ్టులు కాదు ముఖ్యం.. బాధ్యత ముఖ్యం అని తెలిపారు. మద్యం, డబ్బు, బిర్యానీలకు ఆశపడితే దేశ ప్రగతిని శూన్యం చేసిన వారు అవుతారని అన్నారు. భావితరాలకు నిస్వార్థపూరిత ప్రజాస్వామ్య హక్కులను నేర్పించాలి అని పిలుపునిచ్చారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో బి. ఆర్.ఎస్., బిజెపికి బుద్ధి చెప్పారు.

పార్లమెంటు ఎన్నికల్లో బొంద పెట్టాలి

పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు మే 11(వార్తా ప్రభ)** గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పడం జరిగింది పార్లమెంట్ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను బొంద పెట్టాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అయిన కడియం కావ్య ను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ మండలంలోని వెలికట్ట, నాంచారి మడూరు,చింతలపల్లి, వెంకటాపురం, హరిపిరాల, అమర్ సింగ్ తండా,దుబ్బ తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో డప్పు చప్పులు, కోలాటాలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని వారన్నారు. దేశ ప్రజల సేవ కోసం ఇందిరమ్మ కుటుంబం ప్రాణ త్యాగాలు చేశారని అలాంటి కుటుంబానికి అండగా ఉండి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బిజెపి ఈ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ను తరిమినట్లు మతాల మధ్య చిచ్చు పెడుతూ జిఎస్టి పేరుతో సామాన్యులపై భారం మోపి దేవుళ్ళపై రాజకీయం చేస్తున్న బిజెపి పార్టీకి తరిమికొట్టాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ హాయంలో జరిగిన అభివృద్ధి తప్ప కెసిఆర్ హయంలో అభివృద్ధి శూన్యమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6 హామీలలో ఇప్పటికే 5 అమలు చేశాడని,మిగిలిన రుణమాఫీని ఆగస్టు 15 లోపు అమలు చేస్తారన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మొద్దన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష,బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ మల్లయ్య, గ్రామాల ఇన్చార్జీలు కందాడి అశోక్ రెడ్డి, జాటోత్ రవి నాయక్,ధరావత్ సోమన్న,ఎడ్ల వెంకటరెడ్డి, సట్ల చరణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఇమ్మడి శ్రీనివాస్, మొగుళ్ల లింగన్న గౌడ్, తోట అశోక్, గోపి నాయక్, మేఘ్య, నాయకులు జక్కుల రాం రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, సురేష్ చంద్ రెడ్డి, దీకొండ మధు,చెవిటి సధాకర్, చిన్న సురేష్, రావుల కిషన్ రెడ్డి, జితేందర్ రెడ్డి, వల్లపు నారాయణ, చామకూరి సోమయ్య, పాడియా రమేష్,హపావత్ సురేష్,అశోక్ నాయక్, మాదారపు ప్రకాష్,శీలం హరిత,సురేందర్ నాయక్, వీరబాబు, హైమద్ భాషా, కొమ్ము సోమయ్య, నరేష్,అన్వేష్,వీరన్న శోభన్ వెంకన్న సిద్దయ్య ప్రజలు పాల్గొన్నారు.

# 48 హవర్స్ నెక్స్ట్ లెవెల్ మానిటరింగ్!!

- 144 సెక్షన్ అతిక్రమిస్తే కఠిన చర్యలు
- తెలియని వ్యక్తులను స్థానిక ఇండ్లలోకి అనుమతించవద్దు
- ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోండి
- ఎం.శ్రీనివాస్, రామగుండం కమిషన్ ఆఫ్ పోలీస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 48 హవర్స్ నెక్స్ట్ లెవెల్ పర్యవేక్షణ బాధ్యతలను పోలీస్ అధికారులకు, సిబ్బందికి అప్పగించామని తెలిపారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. ఈ మేరకు శనివారం సిపి కార్యాలయంలో "వర్క్ షాప్ విత్ మీడియా పర్సనల్" పేరిట సమావేశం ఏర్పాటు చేసి ఎలక్షన్ కోడ్ వచ్చిన నాటి నుండి నేటి వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పర్యవేక్షణ, తనిఖీలు, చెక్ పోస్టులు, డబ్బు, బంగారం ఇతరత్రా సీజ్ చేసిన వివరాలను వెల్లడించారు సిపి. ఇప్పటివరకు సుమారు ఒక కోటి 80 లక్షల రూపాయల నగదు జప్తు చేసినట్లు తెలిపారు. 1568 పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందికర లోకేషన్లను ట్రేస్ అవుట్ చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్నికలవేళ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేశామని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో బందోబస్తు హై లెవెల్లో ఏర్పాటు చేశామన్నారు. చత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి పోలీసుల సహకారం తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. 144 సెక్షన్ అతిక్రమించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి, ఏఆర్ ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో సూపర్ విక్టరీ సాధిస్తాం

- బిఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ)**: చేవెళ్ల నియోజకవర్గం లోని శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో సూపర్ విక్టరీ సాధిస్తామని బీఆర్ఎస్ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వెల్లడించారు. కార్పొరేటర్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో భారీ ర్యాలీతో అదరగొట్టారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం నుండి రాజీవ్ గృహకల్ప,పాపిరెడ్డి, నెహ్రూ నగర్,గోపి నగర్,మస్జీద్ బండ మీదుగా శ్రీరామ్ నగర్ కాలనీలో మరియు డివిజన్ లోని వివిధ ప్రాంతల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సమక్షంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బైక్ పై కూర్చున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అందరికి అభివాదం చేశారు. ఈ ర్యాలీ లో శేరిలింగంపల్లి యువత భారీ ఎత్తున పాల్గొన్నారు. జోరుగా ప్రారంభమైన బైక్ ర్యాలీలో బీఆర్ఎస్ యువ నాయకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈ భారీ ర్యాలీతో శేరిలింగంపల్లి డివిజన్ మొత్తం గులాబి సైన్యంతో నిండిపోయిందని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పాలనలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి మరొకమారు ఎంపి సీటు బీఆర్ఎస్ కు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రధాన కార్యదర్శి,వార్డ్ మెంబర్లు,బస్తీ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు, యువ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బూత్ కమిటీ మెంబర్స్,కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మన బిడ్డల భవిష్యత్తు కోసం, కొల్లేరు సమస్య పరిష్కారం కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.



**కైకలూరు మే 11 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, కైకలూరు పట్టణంలోని ఎండిఓ ఆఫీస్ కార్యాలయం ఎదురుగా కైకలూరు లో జరిగిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మన బిడ్డల భవిష్యత్తు కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జగన్ కు ఫ్యాను గుర్తుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు మరో ఐదు ఏళ్లపాటు కొనసాగుతాయని లేకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అని అన్నారు. టిడిపి, జనసేన,



బిజెపి కు ఓటు వేస్తే నవరత్న పథకాలు ఆగిపోతాయని అన్నారు. మరో 5 ఏళ్లపాటు సంక్షేమ పథకాలు కోసం చంద్రబాబుకు ఓటు వేయకూడదని అన్నారు. మేనిఫెస్టోలో ఉన్న ప్రతి పథకం అమలు చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది మీ కొడుకు జగన్ దేనిని అన్నారు. మన పిల్లలకు ప్రభుత్వ బడుల్లో నాడు నేడు ద్వారా మౌలిక వసతులు కల్పించామని ఇంగ్లీష్ మీడియం లో బోధన తీసుకొచ్చామని తెలియజేశారు. ఇంటి వద్దకే పౌర సేవలు అందించేలా ఈ ఐదేళ్లపాటు పాలించేమని చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చెప్పుకోదగ్గ ఒక్క పథకం కూడా లేదని అందువల్ల ఇతర పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళుతున్నారని చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పేదవాళ్లకు ఒక సెంటు స్థలం కూడా ఇవ్వలేదని అన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కొల్లేరు రీసర్వే జరుగుతుందని కొల్లేరు భూములను ప్రతి ఒక్కరికి కూడా పంచుతామని అన్నారు. కైకలూరు నియోజకవర్గ ప్రజలందరూ కైకలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే డిఎన్ఆర్ కు ఓటు వేసి గెలిపించాలని మంచివాడు ఎమ్మెల్యే డిఎన్ఆర్ ను గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మీ పెట్టిన ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొని వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేశారు.

# బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం సాధించి తీరుతారు

బిఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ళ నరేష్ (చిన్న)



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ)** : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఅర్ చేసిన అబివృద్దే,చేవేళ్ల పార్లమెంట్ బీఅర్ఎస్ అభ్యర్థి కాసానీ జ్ఞానేశ్వర్ విజయం సాధించి తీరుతారని అని మియాపూర్ మక్త మహబూబ్ పేట్ కి చెందిన బిఅర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల నరేష్ (చిన్న) అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కేసిఆర్ చేసిన అబివృద్ధిని చూసి ప్రజలందరూ బిఅర్ఎస్ వైపే ఉన్నారనేది స్పష్టమవుతుందన్నారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని అఖండ మెజారిటీతో గెలిపించుకొని మన ప్రాంత అభివృద్ధికి సహకరించుకోవాల్సిందిగా అని. ఎంతమంది నాయకులు పార్టీ మారినా ఓటర్లు మాత్రం బీఅర్ఎస్ పక్షాన నిలబడతారని తెలిపారు. కేసీఆర్ 10 ఏండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని,బీఅర్ఎస్ పార్టీ తోనే అబివృద్ధి సాధ్యమని బిఅర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల నరేష్ తెలిపారు.

# ఓటు మన జీవితాన్ని మారుస్తుంది

- మేలుకో యువత ఓటు విలువ తెలుసుకో
- ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్

**జగద్గిరిగుట్ట మే 11 (వార్తాప్రభ)** : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా



జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఓటు నమోదు చేసుకుని ఓటర్ లిస్ట్ లో పేరు వచ్చిన యువతీ యువకులతో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ముచ్చటించారు భారత రాజ్యాంగం ప్రతి భారత పౌరులకి ఓటు వేసే ప్రాథమిక హక్కు కల్పించిందని, ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు 5 సంవత్సరాలు సేవ చేయవలసి ఉంటుంది 18 సంవత్సరా లు నిండిన ప్రతి భారతి పౌరుడికి ఓటు హక్కు కలిగి ఉంటుంది ఈ ఓటును కొంతమంది స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకొని దుర్వినియోగం చేస్తున్నారు భారత యువత ఓటు విలువ తెలుసుకొని మన భవిష్యత్తును మార్చే ఓటు పవిత్రమైనది ఓటును నోటుకు అమ్ముకోకుండా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు వేయాలని మన భవిష్యత్ మనం మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, బత్తిని నాగమణి, తిరుపతమ్మ, యువ ఓటర్లు బాల బాలికలు పాల్గొన్నారు

# సకాలంలో స్పందించిన పోలీసులు దక్కిన ఓ వ్యక్తి ప్రాణాలు

**జగద్గిరిగుట్ట మే 11 (వార్తాప్రభ)** : వ్యక్తిగత కారణాలవల్ల ఓ యువకుడు



ఇంట్లో ఎవరెలేని సమయంలో ఉరి వేసుకోని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళితే జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి అంజయ్య నగర్ లో నివాసముంటున్న సాయి కుమార్ (25) వ్యక్తి గత కారణాలతో విసిగు చెంది ఆత్మహత్య చేసుకునెందుకు సిద్ధం అయ్యాడు. తను చని పోతున్నానని శుక్రవారం అర్ధరాత్రి ఏలూరు లో ఉంటున్న తన బావ కు ఫోన్ చేసి జాగ్రత అంటూ ఫోన్ కట్ చేశాడు. వెంటనే తన బావ అయిన అనిల్ జగత్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా సాయి కుమార్ ను అడ్రెస్స్ ట్రేస్ చేసిన పోలీసులు హుటా హుటిన అక్కడికి చేరకుని ఆత్మ హత్య కు సిద్ధం అయ్యి ఉరివేసుకుంటుండగా కాపాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి సమయం లో సకాలంలో స్పందించి సాయి కుమార్ ను రక్షించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి కి, పెట్రోల్ మొబైల్ పోలీసులు గోపాల్, వినయ్ లకు సాయి కుటుంబ సభ్యులు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చాకచక్యంగా వ్యవరించిన తమ సిబ్బంది ని సీఐ క్రాంతి అభినందించారు.

# ప్రజల ఆశీస్సులతో ప్రత్యామ్నాయ శక్తిగా "బీఎస్పీ"

- బహుజనవాదం గెలవకపోతే ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకమే
- పెట్టుబడిదారులు కార్పొరేట్ వ్యక్తులకే కొమ్ముకాస్తున్న పార్టీలు
- బీఎస్పీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వారి బాగోగులను చూసుకుంటామంటూ ఆయా రాజకీయ పార్టీల నుంచి అభ్యర్థులు పోటీపడే వారిని,ముందుకు సాగే వారధిగా పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు పోటీపడేవారని,బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి అడ్వకేట్ యెర్రా కామేష్ అన్నారు. శనివారం మండలంలోని దంతేలబోర,నారాయణరావు పేట,సంగం,నాగరం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థలోకి పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులు ప్రవేశించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించుకునే సంస్కృతిని సాంప్రదాయాన్ని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్,బిజెపి,టిఆర్ఎస్ పార్టీలతోపాటు వారికి కామ్రేడ్లు కూడా వంత పాడుతూ ముందుకు సాగడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బహుజన వాదం బలంగా వినిపించినందుకే



అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలు,వ్యక్తులు తమ తమ వ్యక్తిగత వైరాలను పక్కకు పెట్టి పార్టీ సిద్ధాంతాలను సైతం తుంగలో తొక్కి లోపాయకారికంగా ఒప్పందాలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 90 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలు,బీసీలు,దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలు తమకు ఓటు వేసే యంత్రాలు గానే చూస్తూ ప్రధాన రాజకీయ పార్టీలు మనుగడ సాగిస్తున్నాయని ఆరోపించారు. ఎప్పుడైతే బహుజన వాదం ప్రజల్లోకి వెళ్తుందో అప్పుడు మాత్రమే ప్రశ్నించే తత్వం మొదలవుతుందని తెలిపారు. కాంగ్రెస్,బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రజాసేవను ఏ మాత్రం నమ్ముకోకుండా డబ్బు పరపతి ఆధారంగా ఆయా వ్యక్తులకు టికెట్లు ఇచ్చారని ఆరోపించారు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం అంటే డబ్బున్న వారికి ఒక హక్కుగా మారిపోయిందని అన్నారు ఈ విధానాన్ని రూపుమాపితే మాత్రమే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. డబ్బులతో అండబలంతో ఓటర్లను కొనుగోలు చేసి ఓట్లు వేయించుకోనాలనుకునే ప్రతీ ఒక్కరికి ఈ ఎన్నికల ద్వారా గుణపాఠం చెప్పాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా బీఎస్పీ బలపడుతోందని అన్నారు. ముక్కు,ముఖం తెలియని వాళ్ళకు,కనీసం ఇప్పటివరకు ముఖం కూడా చూడని వాళ్ళకు ఓటు వేయకుండా నియోజకవర్గ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న తన ఏనుగు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో సాయి,నాగేశ్వరరావు,తాటిపాముల హరికృష్ణ,మురళి తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## కూటమిలో అదే చర్చ.. ఓటు బదిలీ అవుతుందా?

ఏపీలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సమరంలో మూడు పార్టీలు.. టీడీపీ–బీజేపీ–జనసేనలు కూటమి గా ముందుకు వచ్చాయి. వైసీపీ ఓటమి, జగన్‌ను అధికారంలో నుంచి దించేయడమే లక్ష్యంగా ఈ కూటమి మొగ్గ తొడిగింది. సరే... దీనికి సంబంధించి ఎవరు ఎన్ని ఇబ్బందులు పడ్డారు? ఎవరు ఎన్ని ప్రయ త్నాలు చేశారు..? అనేది పక్కన పెడితే.. మొత్తానికి కూటమి పార్టీలు తాంబూలాలు పుచ్చేసుకుని.. ఎన్నికల తతంగంలోకి అడుగు పెట్టాయి. వీరికి కావాల్సింది.. ఉమ్మడి పోరాటం కన్నా.. ఉమ్మడిగా ఓటు బదిలీ కావడం.ఇదే విషయాన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పదే పదే చెబుతున్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాం కు చీలకుండా.. చూడడమే ఇప్పుడు ముఖ్యం. ఇదేసమయంలో కూటమి పార్టీల్లో ఓట్లు బదిలీ కూడా కావాలి. ఈ రెండు కీలక అంశాలే.. ఇప్పుడు కూటమికి ప్రధాన పరీక్ష పెడుతున్నాయి. నిజానికి చెప్పాలం టే.. అనుకున్నంత సానుకూలంగా అయితే.. క్షేత్రస్థాయిలో పరిస్థితి కనిపించడం లేదు. ఈ విషయం ఆయా పార్టీలకు కూడా తెలుసు. ఇప్పటికీ.. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు ఎడమొహం పెడమొహంగానే ఉన్నారు.సరే.. మిగిలిన నియోజకవర్గాల్లో మాత్రం కొంత పనిచేస్తున్నా.. అది పూర్తిగా అధినేతల ముందు మాత్రమే కనిపిస్తున్న ఐక్యత. ఇక, ఈ లొసులు అలా ఉంచితే.. కూటమి ఓట్లు బదిలీ అయ్యేలా చంద్రబాబు, పవ న్‌లు అయితే.. అలుపెరుగని కృషి చేశారు. ఒకానొక దశలో జనసేన కార్యకర్తలను, పవన్ అభిమానులను ముగ్ధులను చేసేందుకు నారాలోకేష్ ను సైతం పక్కన పెట్టారు. మేనిఫెస్టో విడుదలలో కానీ.. కూటమి సభల్లో కానీ.. నారా లోకేష్ కనిపించలేదు. దీనికి కారణం.. నెంబర్ 2 స్థానం పవన్‌దేనని ప్రొజెక్టు చేయడమే.తద్వారా.. జనసేన నుంచి టీడీపీకి ఓట్ల బదలాయింపు చేయాలనేది ప్రధాన లక్ష్యం. ఇక, బీజేపీ నుంచి ఓట్లు బదలాయింపు ఉంటుందా? అంటే.. ఇప్పటి వరకు అలాంటి చర్చలేదు. మరోవైపు.. బదలాయింపు ప్రక్రియ ఎలా ఉన్నా.. మోడీ రాకతో కూటమిలో జోష్ పెరిగిందని పార్టీలు చెబుతున్నాయి. పవన్, చంద్ర బాబు సుడిగాలి పర్యటనలు చేస్తూ.. నాయకులు, కార్యకర్తలు ఎలా ఉన్నా.. తమ పనితాము చేసుకుపోయా రు. తద్వారా.. అయినా.. ఓటు బదిలీ జరుగుతుందని ఆశలు పెట్టుకున్నారు.కానీ, పరిస్థితి మిశ్రమంగానే ఉంది. సీటు దక్కని వారు ఇంకా అసంతృప్తిలోనే ఉన్నారు. ఉదాహరణకు తిరుపతి, నూజివీడు, పి.గన్నవరం, ఎచ్చర్ల, శ్రీకాకుళం, చీపురుపల్లి వంటి అనేక నియోజకవర్గాల్లో సుమారు 50 వరకు స్థానాల్లో నాయకుల మధ్య కలివిడి కనిపించడం లేదు. ఇది కూటమిలో చర్చకు దారితీస్తోంది. అయితే.. చివరి నిముషంలో అధినేతలు ఇచ్చే పిలుపు. తర్వాత జరిగే సమీకరణలు వంటివి ఏమైనా మార్పు చేసే అవకాశం ఉందని అంచనా వేసుకుంటున్నారు. వాస్తవం అయితే.. ఇదే! దీనికి మించి అంతా బాగుందని అనుకుంటే.. వారికి వారు ఇబ్బందులు కొనితెచ్చుకున్నట్టే అవుతుంది.

## కారు గెలిస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయి

### –ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు, మే 11(వార్తా ప్రభ)**కారు గెలిస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న వరంగల్ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి అధిక ఓట్లతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు మేలు కలిగే విధంగా చేశారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో ప్రజల్లో నమ్మపలికి ఓట్లు వేయించుకుని గెలిపించారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోమంజూరైన 1000 కోట్ల సంక్షేమ పథకాల పనులు కుంటుపడిపోయాయని, ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు కళ్యాణ లక్ష్మి, రైతుల రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులకు మేలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి కానీ బిజెపి పార్టీ కానీ ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి శూన్యమే తప్ప ప్రజలకు ఒరిగేది ఏం లేదని అన్నారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎంత మేలు చేసిందో గమనించుకొని ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపిస్తేనే అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు పాలకుర్తి , కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలో పొలాలని ఎడారులుగా మారాయని అలాగే మడిపల్లి, కంటయపాలెం, గుర్తురు గ్రామాల చెరువులను పరిశీలించడం జరిగిందని నీరు లేక వెలవెల పోతున్నాయని అన్నారు.



## అంశం.. ఎన్నికలొచ్చాయ్!

### (వచన కవిత)

రచన... సాహిత్య కళాభూషణ్
డా వేము వందనం
చరవాణి..83743 33907

వచ్చేశాయ్ ఎన్నికలొచ్చాశాయ్
మన నాయకులను ఎన్నుకోను
కుమ్మరిస్తారు కోట్లకొద్దీనల్లధనం
గోనెసంచుల్లో మూటలు కట్టేసి
ఓటుకో నోటు పంచే కుయుక్తితో
విదేశీ మత్తు మందు సీసాలతో!
ఎన్నికల్లో గెలవ డిగ్రీలతో పనేల
రాజకీయ అనుభవం అసలేల
కోట్ల కొద్దీ కాసుల కట్టలు చాలు
వెనుక జేజేలుపలికే కులపోళ్ళు
రిగ్గింగ్ చేయరౌడీమూక చాలు!
ఎన్నికప్రచారంలో మైకుల జోరు
దళిత వాడల్లో పూరి గుడిసెల్లో
ఎర్రకార్పెట్లపై పంక్తి భోజనాలు
పొటోలకోసం విభిన్న పోజులు
సమానత్వ మంటే ఇదేనన్నట్లు!
పెగ్గుమీద పెగ్గు యవతకిచ్చేసి
ఓటుకో పచ్చనోటుపెద్దోళ్ళకిచ్చి
మాయమాటలమేనిపెస్టోలతోజి
మసీదు,చెర్చి, గుడులన్నేక్కేస్తె
మోసపోయిన జనంఅజ్ఞానంతో
బూతుల్లో ఓట్లుగుద్దేస్తారుజనం
ఐదేళ్ల వరకు కానరాని నేతలకు
భారత రాజ్యాంగాన్ని చదవరేల
ఓటు విలువేంటో తెలుసుకోరేల
హక్కుల సాధనకు ప్రశ్నించరేల
సమసమాజ నిర్మాణం కోరరేల
లౌకిక రాజ్యమని మరువనేల
కులమతాల కొట్లాటలాపరేల!!



## సుజనా చౌదరి అనే నేనూ....... మాట ఇస్తున్నానూ.....

- మీ అందరికీ కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటా
- పశ్చిమ ప్రజల కన్నీళ్లను కళ్లారా చూశాను.
- మాతృభూమి కి సేవ చేసే అవకాశం ఇవ్వండి
- భారీ ఊరేగింపులో సుజనా చౌదరి భావోద్వేగ ప్రసంగం



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుంచి సుజనా చౌదరి కాళ్లకు చక్రాలు కట్టుకొని తిరిగినట్టుగా పశ్చిమ నియోజకవర్గమంతా పర్యటించారు. 150 కి పైగా ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. కుల మత వర్గ బేధం లేకుండా అనేక ఆత్మీయ సమ్మేళనాలలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో చివరి ప్రచార సభలో సుజనా భావోద్వేగంగా ప్రసంగించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు అయిన శనివారం భవానిపురం బిజెపి కార్యాలయం నుంచి ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ కుమ్మరిపాలెం విద్యాధరపురం చిట్టినగర్ రథం సెంటర్ మీదుగా కాళేశ్వరరావు మార్కెట్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ మధ్యతరగతి రైతుబిడ్డగా మొదలైన ప్రస్థానం ప్రజల ఆశీస్సులతో రాజ్యసభ సభ్యునిగా కేంద్ర మంత్రిగా సుదీర్ఘ కాలం సేవలందించానన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో మాతృభూమి కి సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు. ఈ ఎన్నికలు ధర్మానికి అధర్మానికి మధ్య జరుగుతున్నాయన్నారు. వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టేందుకు ఏపీ ప్రజలంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ అవినీతి పాలనకు ముగింపు పలకడానికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్లో జరిగిన అవినీతి అరాచకం అక్రమాలు ప్రజల కళ్ళ ముందు కనిపిస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుస్తానని పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. విద్యా వైద్యం మౌలిక సదుపాయాలకు సింహభాగం కేటాయించి పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానన్నారు. వైసిపి పాలకుల చేతగానితనంతో యువత గంజాయికి బానిసలుగా మారారన్నారు. యువతను సరైన దారిలో పెట్టడానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేశారన్నారు. మాటల మనిషిని కాదని చేతలతో చేసి చూపిస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలన్నా రాజధాని అమరావతి నిర్మాణం జరగాలన్న అనుకున్న లక్ష్యం చేరాలంటే ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో చివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందేలా ప్రయత్నం చేస్తానని మాట ఇచ్చారు. కొండ ప్రాంత ప్రజల కష్టాలను కన్నీళ్లను కళ్ళారా చూశానని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని కుటుంబ సభ్యుడిలా అండగా ఉంటానని మాట ఇస్తున్నా అన్నారు. వైసిపి వామపక్ష పార్టీల సానుభూతిపరులు కూడా అభ్యర్థుల మంచి చెడులను బేరీజు వేసుకొని కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి పశ్చిమ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి పశ్చిమాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని 100% పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ టిడిపి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి బుద్ధా వెంకన్న టిడిపి అధికార ప్రతినిధి నాగుల మీరా మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ బిజెపి నాయకులు పైలా సోమినాయుడు జనసేన ఆంధ్రాజోన్ కన్వీనర్ బాడిత శంకర్ టిడిపి మాజీ కార్పొరేటర్లు యేదుపాటి రామయ్య పత్తి నాగేశ్వరరావు చిన్న సుబ్బయ్య యేదుపాటి వెంకటరమణి బిజెపి నాయకురాలు రౌతు రమ్యప్రియ జనసేన డివిజన్ ఇంచార్జ్ తిరుపతి అనూష బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా రోడ్ షోకు బ్రహ్మరథం పట్టిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు

- శ్రీ కనకదుర్గమ్మ వారి వెండి మూడు సింహాలను మాయం చేశారు
- దుర్గమ్మ గుడిని మరింత ఆధ్యాత్మిక క్షేత్రంగా రువుదిద్దుతాం



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తిరుపతి తిరుమల,క్షేత్రం అయోధ్య తరహాలో ఇంద్రకీలాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతామని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి చెప్పారు. ముస్లిం మైనారిటీలకు హజ్ హౌస్ నిర్మాణం, అలాగే ఎస్సీ, ఎస్టీలకు చర్చిల నిర్మాణం చేస్తామని చెప్పారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాలేదని సుజనా దుయ్యబట్టారు. కొండ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతామని చెప్పారు. ఇది ధర్మం–అధర్మం మధ్య జరుగుతోన్న యుద్ధమని అభివర్ణించారు. వైసీపీ పాలనలో అంతా విధ్వంసమేనన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని, తాము గెలిచాక 22 డివిజన్లలో కార్యాలయాలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున సుజనా రోడ్ షో చేస్తున్నారు. సుజనా రోడ్ షోకు బ్రహ్మాండమైన స్పందన వచ్చింది. దారిపొడవునా సుజనాకు మద్దతుగా అభిమానులు నినాదాలు చేశారు. సుజనా రోడ్ షోలో టీడీపీ లోక్ సభ అభ్యర్థి కేశినేని శివనాథ్, వంగవీటి రాధాకృష్ణ, బీజేపీ జాతీయ నాయకుడు షానవాజ్ హుస్సేన్, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, టీడీపీ మైనారిటీ నేత నాగుల్ మీరా, బుద్దా వెంకన్న, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం- కాశీనాథ్ యాదవ్



**కూకట్ పల్లి,మే11 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించి, డివిజన్ సీనియర్ నాయకులు,ఆల్విన్ కాలనీ డివిజన్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్. ఈ సందర్భంగా కాశీనాథ్ యాదవ్ మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కాశీనాథ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆల్విన్ కాలనీ డివిజన్ ఉపాధ్యక్షులు కాశీనాథ్ యాదవ్, సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. మనమందరం కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొనీ గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు జిల్లా గణేష్, ఉపాధ్యక్షులు, చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, జాన్,జగదీష్ ,కట్కే రవి, రాములు గౌడ్ రమేష్ సాగర్ సాయి గౌడ్,జగదీష్, సత్యనారాయణ,నాగభూషణం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీలోకి చేరిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు రేష్మ

**హిందూపురం ,మే11 (వార్తాప్రభ)** హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు రేష్మ శనివారం వైయస్సార్సీపి నాయకులు బాలాజీ మనోహర్, అమానుల్లా, ఆదిమూర్తి గార్ల ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ఆకర్షించడమే పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వారికి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడిగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి

### –ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 11(వార్తాప్రభ):**మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు నిర్వహించిన చివరిరోజు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తనను 70 వేలకు పైగా మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం తో పాటు కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు..గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తానని, అయితే ఎమ్మెల్యే నిధులతో పాటు ఎంపీ నిధులు కూడా తోడైతే సమస్యల పరిష్కారం చాలా సులభతరం అవుతుందని తెలిపారు..ఎంపీ నిధులు రావాలంటే ఎంపీ గా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటర్లకు విజ్ఞాప్తి చేశారు.. ఈనెల 13న ఉదయం వేళలో అందరూ పోలింగ్ బూత్ కు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనీ కోరారు..కార్పొరేటర్ తో పాటు ఎమ్మెల్యే, ఎంపీ లు ఒకే పార్టీకి చెందినవారు ఐతే స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం పంచేయాలి

- నగర శాఖ ప్రతిష్టలను ఇనుమడింప చేయాలి
- ఎన్జీవో సంఘం నేత విద్యాసాగర్.



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా నూతన కార్యవర్గం పనిచేసి నగరశాఖ ప్రతిష్టను మరింత యినుమడింప చేయాలని ఎన్జీవో సంఘ యన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ . విద్యా సాగర్ అన్నారు. ఎపి ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ లో కార్యవర్గ సభుల పదవులకు ఎన్జీవో హెూం లో కో –ఆప్షన్ విధానం లో ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో నగర నూతన అధ్యక్షుడుగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన సివిఆర్ ప్రసాద్ (మలేరియా) బి. రాజశేఖర్ (సహకార)సహాధ్యక్షులుగా, ఎస్ కే నజీరుద్దీన్ (జలవనరులు)కార్యదర్శిగా, వ శ్రీనివాస్ (వ్యవసాయశాఖ)కోశాధికారిగా ఎం. శ్రీనివాస్ (పంచాయితీ రాజ్)సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో ఇదే పదవులు నిర్వహించిన నాయకులు వేర్వేరు జిల్లాలకు బదిలీ కావడంతో ఈ ఎంపిక చేసామన్నారు. రాష్ట్రంలోనే విజయవాడ నగర కార్యవర్గం అత్యధిక సభ్యులతో ఉన్న కార్యావర్గాల్లో ఒకటని వివరించారు. ఈ పదవులకు ఎంపిక చేసిన ఈ నాయకులు గతంలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న విజయవాడ వంటి నగరంలో ఎంతోమంది ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఈ నూతన నాయకులపై ఉందన్నారు. జిల్లా కార్యవర్గం ఎంపిక చేసిన ఈ నూతన నాయకత్వం ద్వారా విజయవాడ సంఘం పేరు ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా పనిచేయాలని కోరారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన నేతలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన పదవులలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవాడ నగర విభాగ ఎన్జీవో సంఘం పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేస్తామన్నారు. తమ సంఘంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో నగర శాఖ మాజీ అధ్యక్షులు జి.నారాయణరావు ,సత్యనారాయణ రాజారావు జె.స్వామి జిల్లా నగర కార్యవర్గ సభ్యులు వివిధ శాఖల ఉద్యోగుల పాల్గొని నూతన కార్యవర్గ సభ్యుల ను అభినందించారు.

## ఎన్నికల్లో ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోండి

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్




**హైదరాబాద్,మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఓటు అనేది ఒక వదునైన ఆయుధమని, కలముతో సాధించలేని ప్రగతిని కూడా ఓటు అనే విలువైన పదముతో మనిషి జీవితంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకొస్తుందన్నారు. చదువుకున్నవాడైన, చదువు రానివాడైనా, శ్రామికుడైన, కార్మికుడైన, వ్యవసాయకుడైన, ఏ వ్యక్తి అయినా ఓటును సరిగ్గా వినియోగించుకొని ఒక మంచి వ్యక్తిని ఎన్నుకొంటే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు సరైన వ్యక్తిని ఎన్నుకునే అవకాశం నీదినని,నీ తలరాతను దిద్దుకునే సమయం ఇదే అని భేరి ఆన్నారు.వదులుకోకు మిత్రమా సమయం ఆసన్నమైంది మేలుకో ఓటు వేసేవాడు గెలవాలంటే 100% పోలింగ్ జరగాల్సిందే ఆన్నారు.ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయాల్సిందేనని,సరియైన వ్యక్తిని ఎన్నుకోవాల్సిందే ఆన్నారు. ఓటు పచ్చ కాగితం కాదు నీ జీవితం మని ఆన్నారు.ఓటు నీ సూపుడు వేలు మీద సుక్క కాదు, అభివృద్ధి జరగకపోతే అదే సూపుడువేలితో నువ్వు సూటిగా అడిగే ప్రశ్న ఆన్నారు. కదలండి... అందరూ కదలండి.. ఎండలు ఉన్నాయని భయపడకండి.. వానలు వస్తాయని బెదరకండి ఆన్నారు.ఏం వేస్తాంలే ఓటు అని ఇంట్లో సోమరిగా కూర్చోకండి, ఈ ఒక్కరోజు అన్ని వదులుకొని ఓటు అనే ఆయుధంతో మీ తలరాతలు మార్చుకోండి అని ఉద్బోధించారు

## పామూరు పట్టణంలో సుడిగాలి ప్రచారం నిర్వహించిన జయసింహారెడ్డి, ఊహ శ్రీ





**కనిగిరి మే 11 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో చివరి రోజు ప్రచారపర్వం పామూరు మండల ఎలక్షన్ పరిశీలకులు నరసారెడ్డి, వెంకట్ రెడ్డి ల ఆధ్వర్యంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎలక్షన్ కమిటీ చైర్మన్ డివి మనోహర్ ప్రసాద్ ల సారథ్యంలో శనివారం సాయంత్రం సుడిగాలి ప్రచారంతో భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల లో రోడ్ షో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో రోడ్ షో సాగించారు. అనంతరం మమ్మీ డాడీ సెంటర్లో జై సింహా రెడ్డి, ఊహ శ్రీ మాట్లాడుతూ కనిగిరి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మా నాన్న ఉగ్ర నరసింహా రెడ్డి ని పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకట సుబ్బయ్య షేక్ షంషూర్, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, డాక్టర్ నాయబ్ రసూల్, దర్శి రాము, షేక్ చిన హాజీ మలన్ (అష్రఫ్ రైస్ ట్రేడర్స్), షేక్ ఖాజ రహమతుల్లా, షేక్ మస్తాన్, నర్సింగ్ సాంబశివరావు, కొండా నరసింహులు,మొబీన మౌలాలి, టిడిపి శ్రేణులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచార ర్యాలీ



**నిజాంపేట్ మే 11 (వార్తాప్రభ)** : పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం చివరి రోజు కావడంతో మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా శనివారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్చార్జి మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మధ్యహ్నం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి వయా బాచుపల్లి సిగ్నల్, ప్రగతి నగర్ గ్రీన్ బావర్చి, ప్రగతి నగర్ కమాన్, ప్రగతి నగర్ అంబీర్ చెరువు పక్కన నుండి 191 కాలనీ, రెడ్డి అవెన్యూ, బండారి లేఅవుట్, నిజాంపేట్ బస్టాప్ హనుమాన్ గుడి నుండి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నర్సరీ వరకు జై కాంగ్రెస్ నినాదాలతో భారీ బైక్ ర్యాలి నిర్వహించారు.

## మళ్ళీ మోసపోవద్దు

- పశ్చిమ నియోజకవర్గ బంగారు భవిష్యత్తు కోసం సుజనా ని గెలిపించండి
- తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బెగ్ పిలుపు





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఐదేళ్లుగా జగన్ పాలన మాఫియా పాలనగా సాగిందని, అన్ని వర్గాల ప్రజలను జగన్ మోసం చేశారని, ప్రజలు మళ్ళీ మోసపోవద్దని పశ్చిమ నియోజకవర్గ బంగారు భవిష్యత్తు కోసం సుజనా చౌదరి ని గెలిపించాలని టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్మెస్ బెగ్ పిలుపు ఇచ్చారు. భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లాండ్ టైట్లింగ్ పేరుతో నల్ల చట్టాన్ని తీసుకు వచ్చి ప్రజల ఆస్తులను కొల్లగొట్టాలని జగన్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయన కుట్రలను నిరోధించాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచవలసిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పశ్చిమ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)నీ ఎంపి అభ్యర్థి కేశినేని చిన్ని నీ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సైకో జగన్ పాలన అంతం కావాలని, నల్ల చట్టం రద్దు కావాలంటే చంద్రబాబు నాయుడు సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ కార్పొరేటర్ య్యేదు పాటి రామయ్య అన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని భారీ మెజార్టీ తో వెస్ట్ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) నీ గెలిపించాలని కోరారు.జగన్ కు బుద్ధి చెప్పే రోజుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, మహిళలను మోసం చేసిన జగన్ నీ ఇంటికి పంపించేందుకు అంతా రెడీగా ఉన్నారని మాజీ కార్పొరేటర్ సుఖాసి సరిత మండిపడ్డారు.

# ధర్మానికి, అధర్మానికి మధ్య ఈ ఎన్నికల సమరం

- టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- బొండా ఉమాతో కలిసి కేశినేని శివనాథ్ కేశినేని, బొండా రోడ్ షోకు బ్రహ్మరథం
- కాబోయే ఎంపి కేశినేని చిన్ని అంటూ స్లోగన్స్
- వేలాది మంది కార్యకర్తలతో ముగింపు రోజు ర్యాలీ
- సైకో పోవాలి...సైకిల్ రావాలంటూ హోరెత్తిన నినాదాలు
- విజయోత్సవ ర్యాలీని తలపించిన ప్రచార ర్యాలీ





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పాముకు తలలో, తేలుకు తోకలో విషం ఉంటుంది . జగన్ కి నిలువెల్లా విషమే. ఇందుకు నిదర్శనం రాజధాని అమరావతిని కాటువేయటమే. ఈ ఎన్నికల సమరం వైసిపికి, ఎన్డయే కూటమి మధ్య కాదని...ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నట్లు టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అభివర్ణించారు. సెంట్రల్ నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొండా ఉమామహేశ్వరావుతో కలిసి శనివారం రోడ్ షో నిర్వహించారు. పాయకపురం సెంటర్ నుంచి పైపుల రోడ్డ్ రింగ్ రోడ్డు వరకు బొండా ఉమాతో కలిసి రోడ్ షోలో కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో బొండా ఉమా తనదైన శైలిలో కార్యకర్తలకు ఉత్సాహన్ని అందించారు. కార్యకర్తలను పేర్లతో పిలుస్తూ.. ర్యాలీ ముందుకిసాగాలంటూ సూచనలందించారు. ఎన్నికల ప్రచార రథం పై నుంచి విక్టరీ సింబల్ చూపిస్తూ కేశినేని శివనాథ్, బొండా ఉమామహేశ్వరరావు సైకిల్ గుర్తుకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున జరిగిన ఈ రోడ్ షో భారీ స్థాయిలో జరిగింది. వేలాది మంది టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ రోడ్ లో బొండా ఉమా కుమారులు ప్రచార రథం ముందు నడుస్తూ కార్యకర్తల్లో జోష్ నింపారు. కేశినేని శివనాథ్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు కాబోయే ఎంపి శివనాథ్ అంటూ నినాదాలు చేశారు. రోడ్ షోకు బ్రహ్మాండమైన స్పందన వచ్చింది. దారిపొడవునా కేశినేని శివనాథ్, బొండా ఉమాకి మద్దతుగా అభిమానులు జై టిడిపి, జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో అంతా విధ్వంసమే జరిగిందన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని తెల్చి చెప్పారు. ఆంధ్రరాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ఎంతో అవసరమో ప్రజలు గుర్తించారనన్నారు. విజయవాడ పార్లమెంట్ లో సగటు సామాన్యుడి జీవన ప్రమాణాలు పెంచటానికే ప్రాధాన్యత ఇస్తానని ప్రకటించారు. ఓటర్లందరూ పోలింగ్ రోజు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. సైకిల్ గుర్తుపై ఓటు రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ జగన్, వెల్లంపల్లి గులకరాయి డ్రామా అట్టర్ ఫ్లాప్ అయింది. అమయాకుల్ని ఇరికించి బలి చేయాలనుకున్నాడు.వాళు తీసుకున్న గోతిలో వాళ్ళే పడ్డారు. ఈ ఎన్నికల్లో కూడా వైసిపి సూపర్ అట్టర్ ఫ్లాప్ కానుందని, ప్రజలు ఆల్రెడీ ఫిక్స్ అయిపోయారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ సమన్వయ కర్త బొలిశెట్టి వంశీ కృష్ణ, దాసరి కనకరావు, టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు తమ్మలపెంట శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు, బొండా రవితేజ, బొండా సిద్దార్థ లతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ పై కన్నెర్ర చేసిన రాష్ట్ర ప్రజలు, ఓటుతో తిరుగుబాటుకి సిద్ధం - టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)

- పశ్చిమం రోడ్ షోలో పాల్గొన్న కేశినేని శివనాథ్
- కాబోయే ఎంపి కేశినేని చిన్ని అంటూ స్లోగన్స్
- సెంట్రాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచిన వంగవీటిరాధకృష్ణ
- రోడ్ షోలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి షానవాజ్ హుస్సేన్
- ముగింపు రోజు ర్యాలీలో కదంతొక్కిన నారీ లోకం
- సైకో పోవాలి...సైకిల్ రావాలంటూ హోరెత్తిన నినాదాలు





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్ మంచి చేస్తే ఓటు వేయాలనంటున్నాడు. వైసిపి ప్రభుత్వం అంతా అవినీతి మయం. మంచికి చోటు ఎక్కడ వుంది. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ పై కన్నెర్ర చేశారని..అందుకే ఓటుతో తిరుగుబాటు చేసేందుకు ప్రజలందరూ సిద్ధంగా వున్నారని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరితో కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీ శనివారం నిర్వహించారు. భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డు నుంచి కుమ్మరిపాలెం సెంటర్ వరకు ఈ రోడ్ షో లో కేశినేని శివనాథ్ పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి విజయాన్ని కాంక్షిస్తూ టిడిపి స్టార్ క్యాంపయినర్ వంగవీటిరాధకృష్ణ, మాజీ కేంద్ర హెూంమంత్రి, బిజెపి నాయకుడు షానవాజ్ హుస్సేన్ ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. చైతన్య రథం వీరందరూ ప్రజలకు అభివాదం చేస్తుండగా, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఎంపి ఓటు సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే ఓటు కమలం గుర్తు పై వేయాలని అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున జరిగిన ఈ రోడ్ షో భారీ స్థాయిలో జరిగింది. వేలాది మంది టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇక కుమ్మరి సెంటర్ వద్ద మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కేశినేని శివనాథ్, సుజనా చౌదరికి గజమాలతో ఘనస్వాగతం పలికారు. కేశినేని శివనాథ్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు కాబోయే ఎంపి శివనాథ్ అంటూ ఒకసారి నినదించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలోనే కాదు..రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదించబోతున్నారు. భారీ మెజార్టీతో గెలవబోతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలు క్లీన్ స్వీప్ చేయబోతున్నట్లు చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం సుజనా చౌదరి నాయకత్వంలో 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి విషయంలో బెస్ట్ గా నిలబడుతుందని,..సుజనా చౌదరి ఆవిధంగా కృషి చేస్తారన్నారు. ఎన్నికల రోజు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఇక సుజనా చౌదరి మాట్లాడుతూ తిరుమల, అయోధ్య తరహాలో ఇంద్రకీలాద్రిని ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదిద్దుతానన్నారు. ముస్లిం మైనారిటీలకు హజ్ హౌస్ నిర్మాణం, అలాగే ఎస్సీ, ఎస్టీలకు చర్చిల నిర్మాణం చేస్తామని చెప్పారు. కొండ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతామని చెప్పారు. ఇది ధర్మం-అధర్మం మధ్య జరుగుతోన్న యుద్ధమని అభివర్ణించారు. వైసీపీ పాలనలో అంతా విధ్వంసమేనన్నారు. ఏపీలో, దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్.బేగ్, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సొలంకి రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్, విజయవాడ సిటీ ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్, బిజెపి నాయకులు భేసు కంఠేశ్వరరావు. మాజీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ పైలా సోమినాయుడులతో పాటు బిజెపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమ అభివృద్ధి బ్యాటరీ టార్చ్ గుర్తు ఎమ్మెల్యే పోతిన రాము గెలుపు తోనే సాధ్యం

- జైభారత్ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు
- నగరం అంతా జైభారత్ బ్యాటరీ టార్చ్ భారీ రోడ్ షోలు




**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ అభివృద్ధి జైభారత్ పార్టీతోనే సాధ్యమని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు చెప్పారు. తమ్మిన పోతరాజు, మరుపిళ్ల చిట్టి, పోతిన చిన్నా, సన్యాసిరావు లాంటి వారు ఎమ్మెల్యేలుగా చేసిన పశ్చిమ నియోజకవర్గానికి ఇపుడు మరో రాజకీయ అవకాశం వచ్చిందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని, వన్ టౌన్ ని అభివృద్ధి చేసుకుందామని ఓటర్లకు పిలుపునిచ్చారు. విజయవాడ పశ్చిమలో శనివారం ఉదయం చిట్టినగర్ కొత్త అమ్మవారి దేవాలయం నుంచి, రథం సెంటర్ వరకు, కుమ్మరి పాలెం సెంటర్ నుంచి సితార సెంటర్ వరకు జై బారత్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం నెహ్రూబొమ్మ సెంటర్ నుంచి వించి పేట వరకు ర్యాలీ చేశారు. పోతిన రాము కార్నర్ మీటింగులలో ఓటర్లనుద్దేశించి మాట్లాడుతూ, పశ్చిమ నియోజకవర్గాన్ని తాను మోడల్ నియోజకవర్గంగా మారుస్తానని హామీ ఇచ్చారు. భవానీపురంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, పిల్లలకు ఎమ్యూజ్ మెంట్ పార్క్, కొండ ప్రాంతంలో మెట్ల పునరుద్ధరణ, మంచి నీటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని పోతిన రాము చెప్పారు. విజయవాడకు ప్రధాని మోదీ వచ్చి ఏం మేలు చేశారని, అమరావతి, ప్రత్యేక హెూదా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణపై ఏం చేశారని విమర్శించారు. జైభారత్ రోడ్ షోలో పోతిన రాముతోపాటు కార్మిక నాయకుడు బూరాడ యజ్ఞనారాయణ, జైభారత్ నాయకులు, రవికిరణ్, మహంత్ నాయర్, బెజవాడ నాని, పోతిన శ్రీనివాసరావు, రాయన మణి, తదితరులు పాల్గొన్నారు.



## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్- జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సాధారణ ఎన్నికల సందర్భంగా స్థానిక నోబుల్ కళాశాల ఆవరణలో 75- మచిలీపట్నం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం సందర్శించి, అక్కడి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఈనెల 13వ తేదీ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుం దని అన్నారు. ఈనెల 12వ తేదీ ఉదయం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు వచ్చి పోలింగ్ మెటీరియల్ తీసుకుని వారి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్తారని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఆయా రూట్లవారీగా కౌంటర్లు ఏర్పాటుచేసి పోలింగ్ మెటీరియల్ పంపిణీ సకాలంలో జరగాలని, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, ఆహారం కనీస వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో కి సూచించారు. రిటర్నింగ్ అధికారి, బందరు ఆర్డిఓ ఎం వాణి, ఎన్నికల సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## డిఎన్ఆర్ ను ఆశీర్వదించండి - కోడలు దూలం స్వాతి

**కైకలూరు మే 11 (వార్తాప్రభ)** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు చిన కోడలు దూలం స్వాతి గారు ఈ ఉదయం కైకలూరులోని 9, 10,11 వ వార్డులలో ..వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమం లో పాల్గొని ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని.. జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పవిత్రమైన ఓటు




'రాజ్యాంగం' ఒసగిన
పవిత్రమైన ఓటు
వృధా గనుక చేసిన
దాపురించును చేటు
రాజకీయ ఎరలకు
ఇవ్వరాదోయ్! చోటు
ప్రజాస్వామ్యానికిలజి
వేయరాదోయ్ వేటు
అమ్ముడు పోకూడదు
చెరుపు చేయును నోటు
అమూల్యమైన ఓటు
వేసి విజ్ఞత చాటు
ఓటును అమ్ముకునే
నీచమైన అలవాటు
మానుకుంటే మేలు
వినియోగమైన చాలు

**-గద్వాల సోమన్న**
,9966414580

# ఎన్డీఏ కూటమి విజయంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీఏ కూటమి విజయంతోనే భారతదేశం ,ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతాయని యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ చెప్పారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా జవ హర్ విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. అలాగే శనివారం ఆయన తిరువూరు నియోజకవర్గ పరిధిలోని విస్సన్నపేటలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో జవహర్ మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రానుందని చెప్పారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. చంద్రబాబు సీఎం అవ్వాలని రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్డీఏ కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందన్న ధీమాని వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ ఎంపీగా కేశినేని శివనాధ (చిన్ని) ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు. అలాగే జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోనూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఖాయమని చెప్పారు. ఇదిలావుండగా తిరువూరు ఎమ్మెల్యే అభ్యర్థి కోలికపూడి శ్రీనివాస్ కి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయించిన జపమాల,రాజ దండం తో పాటుగా జీసెస్ ప్రతిమను అప్పికట్ల జవహర్ అందించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు అప్పికట్ల కుమార్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఎస్ కే యాసిన్, జనరల్ సెక్రెటరీ కనపర్తి రమేష్, స్టార్ క్యాంపెయినర్ నాయకులు గుడిసె పాల్ రాజ్, జనసేన జనరల్ సెక్రటరీ తోట కిషోర్ ,యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ట్రెజరర్ వంగూరి చంటి తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే తరానికి బంగారు బాట కోసం.....

# అనారోగ్యాన్నిసైతం లెక్కచేయని నిన్నటి తరం



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో,ఆలాగే విజయవాడ పార్లమెంటు స్థానాల్లో ఎన్డీయే కూటమి గెలుపు కోసం నిన్నటి తరం నాయకులు తమ అనారోగ్య సమస్యలు సైతం పక్కన పెట్టేసారు. రేపటి తరానికి బంగారు బాట వెయ్యాలంటే... దీన్ని లెక్కచేయకూడదని చాటి చెబుతూ.. .సీనియర్ రాజకీయ నాయకులు, ఇటీవలే బీజేపీలో చేరిన పోతిన వెంకటేశ్వరరావు శనివారం జరిగిన ఎన్డీయే కూటమి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గెలుపు కోరుతూ స్వయంగా ప్రచారంలో దిగారు. పశ్చిమ లో జరిగిన బీజేపీలో ముగింపు ప్రచార రథంపై పోతిన ఎక్కడం నిజంగా మిరాకిలే...50 సంవత్సరాలు కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయుడు గా వున్న ఆయన గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న పోతినకు బీజేపీలో చేరాక నూతనోత్సాహం ఉరకలు వేస్తున్నట్టుగా ఎన్నికల ప్రచారంలో తిరగడం ఆయన వర్గీయులోనే చర్చనీయాంశంగా మారింది. అంటే మనస్సు తేలిక పడితే అనారోగ్యం తనంతట తానే మాయమౌతుందనే ఆయుర్వేద వైద్యులు చెబుతున్నది పోతిన విషయం ఋజువైనట్టే...ఏదేమైనా పోతిన శనివారం పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గెలుపు కోసం ముందుకు రావడం హర్షణీయమని ఆయన వర్గీయులు తెలిపారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయం

## • బి.ఆర్.ఎస్.నేత అన్వర్ షరీఫ్



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ):** ఈనెల 13 మే న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలువు ఖాయమని శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ కు చెందిన శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ముస్లిం మైనారిటీ ప్రెసిడెంట్ ఎం.డి.అన్వర్ షరీఫ్ అన్నారు.శనివారం ఆయన ఓ సమావేశంలో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేన్నారు అన్నారు.ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపుడి గాంధీ చేపడుతున్న అభివృద్ధి సంక్షే మాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడడంతో పార్లమెంట్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గెలిపించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి కాసని జ్ఞానేశ్వర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం



**దుండిగల్ మే 11 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని బ్లూమ్స్ కాలనీ, కీర్తి హెూమ్స్ కాలనీ లో శనివారం కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గొంతుకను పార్లమెంట్ లో ప్రశ్నించడానికి బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, అక్రమ్, శ్రీకాంత్, కాలనీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలతో మమేకమై యాదవ అభ్యర్ధులను గెలిపించుకుందాం..

- యాదవ సంఘీయులకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు
- ఎస్. సోంప్రకాష్ యాదవ్ పిలుపు



**తిరుపతి, మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత దేశ వ్యాప్తంగా నాడు-నేడు ఏనాడైనా అఖిల భారత యాదవ మహాసభ మాత్రమే పార్టీల కతీతంగా అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న యాదవ అభ్యర్ధులను కలుస్తూ వారు విజయం సాధించాలని ఆకాంక్షిస్తుందని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్. సోంప్రకాష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ.. అన్ని వర్గాల ప్రజలతో మమేకమైన, సేవాతత్పరులైన యాదవ అభ్యర్ధులు విజయాలు అందుకునేందుకు అఖిల భారత యాదవ మహాసభ నాయకులు తమ పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడే కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వివిధ పార్టీలలో పోటీలో ఉన్న యాదవ అభ్యర్ధులను సోంప్రకాష్ యాదవ్ నేతృత్వంలో అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షురాలు ఎస్. మహేశ్వరి యాదవ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ ముఖ్య బాధ్యుల పర్యవేక్షణలో పలువురు సంఘ నేతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న పలువురు యాదవ అభ్యర్ధులను కలిసి వారు ప్రజా జీవితంలో ఎమ్మెల్యేలుగా, పార్లమెంట్ సభ్యులుగా విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అఖిల భారత యాదవ మహాసభ వంద సంవత్సరాల పండుగ (శతాబ్ధి) ఉత్సవాల్లో సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన "యాదవాభ్యుదయం" కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 1800 గ్రామ కమిటీలు, 300 క్లస్టర్లను ఏర్పాటు చేయడం అఖిల భారత యాదవ మహాసభ పరంగా దేశంలోనే చారిత్రాత్మకమైన పరిణామమని వారు అన్నారు. వైసీపీ, టీడీపీ ప్రధానమైన పార్టీలు ముందుగానే యాదవ జాతిలో చైతన్యం వచ్చిందని నిఘా వర్గాల ద్వారా గుర్తించి తద్వారా ఆయా పార్టీలు అధిక స్థానాలు యాదవులకు కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు తమకున్న సమాచారం అన్నారు. అందులో భాగంగానే గతంతో పోలిస్తే యాదవ, ఉప శాఖలకు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా వివిధ పార్టీలు అత్యధిక స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. దక్షిణ భారత దేశంలో మొట్టమొదటి సారిగా రెండు ప్రధాన పార్టీలు ఏలూరు పార్లమెంటుకు యాదవులనే నిలపడం.. అందులో ఒకరు తప్పనిసరిగా పార్లమెంటుకు వెళ్ళనుండటం ఒక రికార్డు అని సోంప్రకాష్ ఆ ప్రకటనలో తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలుగా సీనియర్ నాయకురాలు అయిన ఒక మహిళ ఎన్నికై పనిచేస్తున్న ఈ సమయంలో ఈ పరిణామం యాదవ జాతికి శుభ సూచికముగా తాము భావిస్తున్నామన్నారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. మహేశ్వరి యాదవ్ నేతృత్వంలో 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా వివిధ పార్టీలలో పోటీ చేస్తున్న పలువురు ప్రధాన యాదవ అభ్యర్ధులను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కలిసి పోటీలో ఉన్న యాదవ అభ్యర్ధులు తప్పనిసరిగా విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తూ.. తిరుమల వెంకన్న శాలువాతో సత్కరించి, వెంకన్న స్వామి లడ్డూ ప్రసాదాన్ని అభ్యర్ధులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రధాన పార్టీ అభ్యర్ధులుగా యాదవులు పోటీలో లేని ప్రాంతంలో యాదవ జాతి నుంచి వచ్చిన సమాజ్‌వాది పార్టీ, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్ధులు మరియు ఇండిపెండెంట్ అభ్యర్ధులుగా కూడా యాదవులు అనేక చోట్ల ఎన్నికల బరిలో ఉన్నారని, ప్రధాన పార్టీలలో యాదవులు లేని చోట్ల వారిని బలపరిచి యాదవ జాతి సత్తా చాటాలన్నారు. ఈ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో పోటీలో ఉన్న అనేక మంది ప్రధాన పార్టీల అభ్యర్ధులను అనేక చోట్ల అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ముఖ్య నాయకులు పి.ఎం.కొండయ్య యాదవ్, తట్టి అర్జునరావు యాదవ్, దొడ్డాక ఆంజనేయ మూర్తి యాదవ్, అంగడాల పూర్ణచంద్రరావు యాదవ్, శేషపాణి యాదవ్, రాజేశ్వరరావు యాదవ్, మన్నె పోతురాజు యాదవ్, నాగమల్లేశ్వరి యాదవ్, పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, వాసు యాదవ్, ఎర్రాకుల శ్రీనివాస యాదవ్, తాడిబోయిన లక్ష్మీప్రసాద్ యాదవ్, దత్తాత్రేయ యాదవ్, అల్లు రమణ యాదవ్, డా. శ్రీకాంత్ యాదవ్, డా. ప్రసాద్ యాదవ్, నారాయణ స్వామి యాదవ్, మల్లిఖార్జున యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, వెంకట రమణ యాదవ్, మట్లె వేణు యాదవ్ మరియు తదితర అఖిల భారత యాదవ మహాసభ స్థానిక నాయకులు పాల్గొన్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# వైసీపీ అభ్యర్ధి ఆసిఫ్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించండి

• పశ్చిమ ప్రజలకు జనసేన నాయకుడు షేక్ గయాజుద్దీన్ పిలుపు • పోతిన మహేష్ కి ఐజా కి అంతర్గత కలహాలు ఉన్నా.. ఇద్దరి అడుగులూ వైసీపీ గెలుపు వైపే....



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఒకే (జనసేన) పార్టీలో వున్నప్పుడు ఆ ఇద్దరిదీ ఎడమొఖం.. పెడమొఖం. ఇద్దరూ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీటు ఆశించి భంగపడినవారే...బాటలు వేరైనా బాటచారు ఒక్కటే....అడుగులు వేరైనా అడుగు జాడలు ఒక్కటే.... అని పశ్చిమ లో జనసేన నాయకులు పోతిన మహేష్, గయాసుద్దీన్ (ఐజా)లు నిరూపించారు. జనసేన పార్టీ ముస్లిం మైనారిటీల వర్గానికి చెందిన ఐజా జనసేన పార్టీ రెబల్ అభ్యర్థి గా నామినేషన్ వేసి ఆ తరువాత ఉపసంహరణ చేసిన విషయం తెల్సిందే. ఐతే శనివారం ఐజా తన కీలకమైన నిర్ణయాన్ని మీడియా సాక్షి గా వెల్లడించారు. పేదవాడికి ధనవంతుడికి మధ్య జరుగుతున్న ఎన్నికల పోరాటంలో పేదవాడైన వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్ ని గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాసుద్దీన్ పిలుపునిచ్చారు. శనివారం భవానిపురంలోనీ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ కనీసం 20,000 మెజార్టీతో గెలుస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి దిగుమతి అయిన బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి ఇక్కడి స్థానికులకు అవసరం లేదని, స్థానికుడైన వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ తోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. పొత్తులో భాగంగా కూటమి తరుపున పశ్చిమ సీటును బిజెపి కి కేటాయించారని, అయితే బిజెపి నాయకత్వం జనసేన నాయకులను, కార్యకర్తలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని, గాలికి వదిలేసారని ఘాటుగా విమర్శించారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువగా మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ ,బీసీలు కాపులు ఉన్నారని, వీరందరూ రానున్న ఎన్నికల్లో ఆసిఫ్ కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఐజా విజ్ఞప్తి చేశారు. ఎక్కడి నుంచో దిగుమతి అయిన సుజనా చౌదరి అవసరం ఇక్కడ ప్రజలకు లేదని అన్నారు. అనేక సమస్యలు ఉన్న పశ్చిమ నియోజక వర్గమును స్థానికులే సరైన రీతిలో అభివృద్ధి చేయగలరని అన్నారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని గెలిపించడం ఎంత అవసరమో, విజయవాడ పశ్చిమ లో ఆసిఫ్ ను గెలిపించడం కూడా అంతే అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో పోతిన మహేష్ జనసేనపార్టీ వ్యవహారాలపై కొన్ని నిజాలు మాట్లాడారనీ అన్నారు. విజయవాడలో జనసేన పార్టీని ఇన్నాళ్లూ బతికించింది పోతిన మహేష్ అని ప్రకటించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి ఆసిఫ్ గెలుపుతోనే సామాన్యుడికి న్యాయం జరుగుతుందని ఐజా స్పష్టం చేశారు.

# ధర్మరాజు పై వెబ్ సిరీస్ రావాల్సిన అవసరం ఉంది- డా.గజల్ శ్రీనివాస్



**హైదరాబాద్ మియాపూర్ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ధర్మాత్ముడయిన చక్రవర్తి ధర్మరాజు వ్యక్తిత్వం పై సమగ్రమైన వెబ్ సిరీస్ రావాల్సిన అవసరం ఉందని, ఆయనలోని ఉత్తమమైన వ్యక్తిత్వాన్ని, రాజనీతి, పరిపాలన సంస్కరణలు, దక్షత, అనేక అంశాలపై లోతుగా విశ్లేషణ జేస్తూ దృశ్య కావ్యం చిత్రీకరణ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, శ్రీ కృష్ణుడు తన అవతార కారణమైన ధర్మ సంస్థాపన లక్ష్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ధర్మరాజు ను భరత వర్షానికి మహా చక్రవర్తి ని చేశాడని డాక్టర్ గజల్ శ్రీనివాస్ అన్నారు.బరంపురం కు చెందిన డాక్టర్ కొల్లూరి నారాయణ రావు రాసిన సిద్ధాంత గ్రంథం శ్రీ మదాంధ్ర మహా భారతం, ధర్మరాజు పాత్ర గ్రంథ ఆవిష్కరణలో సభలో ముఖ్య అతిధిగా డాక్టర్ గజల్ శ్రీనివాస్ పాల్గొని గ్రంథ అవిష్కరణ చేసి రచయిత ను ప్రశంసించారు. నేటి యువతకు అర్ధ మయ్యే రీతిలో గ్రంథాన్ని రూపొందించినందుకు రచయితను అభినందించారు. మియాపూర్ హేమదుర్గా టవర్స్ లోని, సాంస్కృతిక నిలయంలో ఘంటశాల గాన సాధన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని శ్రీమతి ద్విభాష్యం కళ్యాణి, శ్రీ సాధనాల స్వామి నాయుడు, డా.హరి శంకర్ శర్మ, శ్రీ బుద్ధరాజు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ గాయకులచే ఘంటసాల సంగీత విభావరి జరిగింది.



# కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇద్దాం

## • శాసనసభ్యులు అరికెపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి పూర్తి మద్దతు కై శనివారం చందానగర్ డివిజన్ లో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది అని,కార్యకర్తలలో కొత్త జోష్ వచ్చినది అని,ఉత్సహంగా బైక్ ర్యాలీ లో పాల్గొనడం జరిగినది అని,విస్తృత ప్రచారం చేయడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని,ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు చేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పేదలకు అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.కాసాని జ్ఞానేశ్వర్ అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం అని ఈ విజయం ను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని,ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు.కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినదని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం అని, అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# మల్కాజ్ గిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

## • కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ మే 11 (వార్తాప్రభ) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపల్ పరిధి మల్లంపేట్ లోని లేక్ రిడ్జ్ హెూమ్స్ కాలనీలో బి.ఆర్.ఎస్. పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మ రెడ్డి గెలుపు కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. మీ సందర్భంగా వారు గడప గడపుకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శామీర్ పేట రంగయ్య, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, నాయకులు మాదాస్ నర్సింగ్ రావు, బెజ్జాం శ్రీను, నాయకులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కామినేని శ్రీనివాస్ గెలుపు ఖాయం.

## జనసేన నాయకులు వడుపు ప్రసాద్.



**కైకలూరు మే 11 (వార్తా ప్రభ)** కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వదర్లపాడు జనసేన పార్టీ నాయకులు వడుపు ప్రసాద్ మాట్లాడుతూ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ గెలుపు దాదాపుగా ఖాయం మైందని మంచి మనిషి పిలవగానే పలికే వ్యక్తి, ఎవరు ఈ ఆపదలో ఉన్న వెంటనే స్పందించే వ్యక్తి, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ అని, కైకలూరు నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు కూడా మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ కు కమలం గుర్తుకు ఓటేసి కామినేని శ్రీనివాస్ ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వదర్లపాడు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు తీరును ఖండించండి - కూటమిని ఓడించండి

● ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు రత్న కుమార్



**కాకినాడ,మే 11 (వార్తాప్రభ) :** వర్గీకరణను ప్రధానంగా తన మేనిఫెస్టో లో చేర్చిన చంద్రబాబు నాయుడుని, కూటమి అభ్యర్థులను ఓడించాలని ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రత్నకుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 54 లక్షల మంది మాలలున్నారని వీరి ఓట్లు తమకు అవసరం లేదన్నట్లుగా తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరు అద్దం పడుతుందని రత్నకుమార్ అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి అంశంగా వర్గీకరణను చేర్చారని తమ కూటమి అధికారంలోకి వస్తే వర్గీకరణ చేస్తామని అనడం సరికాదన్నారు.ఓట్ల కోసం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న తెలుగుదేశం పార్టీని, దాని మిత్ర పక్షాలను ఓడించవలసిన అవసరం మాలలపై ఉందన్నారు.ఈ ఎన్నికలలో మాల సోదరులు, ప్రజాస్వామ్యవాదులు అప్రమత్తంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు సాధ్యంకాదని చెప్పినా వర్గీకరణ అంశాన్ని తిరిగి తన స్వార్థం కోసం ముందుకు తెస్తున్న తెలుగుదేశం పార్టీని ఓడించాలని ఏపీ మాల మహానాడు విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ కూటమి అభ్యర్థులను ఓడించి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

## గౌతమ్ నగర్ లో వేలాది మందితో ర్యాలీ నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

● భారతీయ రాష్ట్ర సమితికి జనం నీరాజనం

● గౌతమ్ నగర్ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

● హాజరైన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్



**మల్కాజిగిరి, మే 11 (వార్తాప్రభ) :** గౌతమ్ నగర్ డివిజన్లో నిర్వహించిన వేలాదిమంది పాదయాత్రలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు బిహారి బస్తి ఇందిరా నెహ్రూ నగర్ జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ జ్యోతి నగర్ మిర్యాలగూడ మల్కాజిగిరి వరకు ఈ ర్యాలీ కొనసాగింది ఈ సందర్భంగా వేలాది మందితో ర్యాలీ నిర్వహిస్తున్న సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు భారతీయ రాష్ట్ర సమితి కి జనం నీరాజనం పలికారు కారు గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిరి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మరి రాజశేఖర్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవులు ప్రజలకు విన్నపించారు జై తెలంగాణ కారు గుర్తుకే మన ఓటు అంటూ చేసిన నినాదాలు వర్తించాయి

## ఎమ్మిగనూరులో వైసీపీకి భారీ షాక్



**ఎమ్మిగనూరు,మే 11 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజక వర్గ పరిధిలో తెదేపా బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నందవరం మండలం ముగతి గ్రామంలో వైసిపి మైనార్టీ నాయకులు అక్బర్ బాషా, చాన్ పీరా, రుక్మాన్, బందే నవాజ్, పాపారాయుడు, గఫూర్, అల్లావుద్దీన్, బెడ్డ కాజా, వలి ఇబ్రహీం,బోయ హనుమప్ప తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీ ప్రభుత్వం అరాచక పాలన నచ్చక తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు పార్టీలో చేరిన వారికి పార్టీ తగిలి గుర్తింపు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్,కొండారెడ్డి ,బోయ దస్తగిరి, తులసిరామ్ యాదవ్ పాల్గొన్నారు.

## వైసిపి కి భారీ షాక్

● వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన50 కుటుంబాలు యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో టిడిపిలోకి



**గన్నవరం,మే 11 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం చాను పల్లి వారి గూడెం గ్రామం కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలు ఆహ్వానించిన యార్లగడ్డ వెంకట్రావు వైసీపీని వీడికి తెలుగుదేశం పార్టీలోనీ కూచిపూడి సత్య, సొంగ ఆకర్ష్, దేవరపల్లి అభిరామ్, జంకా కిషోర్, వేల్పుల తరుణ్, వేల్పుల సుమంత్, వేల్పుల బాబి, దేవరపల్లి యోహాన్, బెజవాడ అనిల్, రాహుల్, జయంతి అనిల్, పాల ప్రదీప్, వేల్పుల జీవన్, కంచర్ల మల్లి తదితరులు పాల్గొన్నారు.

## వంతాడలో సాయి తర్షిత్ ప్రచారం





**ప్రత్తిపాడు,మే 11 (వార్తాప్రభ) :** ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య ప్రభ రాజా గెలిపించాలని కోరుతూ తనయుడు సాయి తర్షిత్ ప్రత్తిపాడు మండలం, వంతాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికారు.అడుగడుగున మహిళలు వారింటికి స్వాగతం పలుకుతూ, పూలుచల్లుతూ, హారతులు ఇస్తూ బ్రహ్మరథం పట్టారు. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్ కి హామీ ఇచ్చారు. యువకులు తర్షిత్ తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని,సైకిల్ కి ఓటు వేయాలి అని ఓటర్లను కోరారు... ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి క్షేత్రములో వైయస్సార్సీపి విజయానికి అప్స్ ప్రత్యేక పూజలు



**పెడన,మే 11 (వార్తాప్రభ) :** పట్టణ స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వై ఎస్ ఆర్ సిపి అత్యధిక అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి రెండవసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాలని, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర రావు పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము విజయం సాధించాలని అత్యధిక ఎంపీ స్థానాల్లో విజయం సాధించి పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా గుర్తింపు పొంది దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషించాలని కోరుకుంటూ శ్రీ వాసవి క్షేత్రంలోని శ్రీ వాసవి మాతకు 108 కొబ్బరికాయలు కొట్టారు. శ్రీ మహాగణపతి, శ్రీ ఆంజనేయ స్వామివారికి, శ్రీ మహిషాసుర మర్దని దేవికి శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర స్వామి స్వామివారికి శ్రీ అయ్యప్ప స్వామి స్వామివారికి అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామివారికి, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న. ఈ సందర్భంగా ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజా బలంతో పాటు దైవ బలం కూడా ఉండాలని ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కలగజేయాలని వాసవి మాతను ప్రార్థిస్తున్నామన్నారు. మేము ఏ విధమైనటువంటి ప్రభుత్వ పథకాలు పొందనప్పటికీ పేదలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేసి మరింత మెరుగైన పాలన అందించి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి ఆంధ్ర ప్రదేశ్ ను అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్ది అందరి ప్రశంసలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం పని చేయాలి

● నగర శాఖ ప్రతిష్టలను ఇనుమడింప చేయాలి.. ● ఎన్జీవో సంఘం నేత విద్యాసాగర్.



**విజయవాడ,మే 11 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గా నూతన కార్యవర్గం పనిచేసి నగరశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని ఎన్జీవో సంఘ యన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ . విద్యా సాగర్ అన్నారు. ఏపి ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ లో కార్యవర్గ సభుల పదవులకు ఎన్జీవో హోం లో కో –ఆప్షన్ విధానం లో ఎన్నిక నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ కార్యదర్శి ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో నగర నూతన అధ్యక్షుడుగా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన సివిఆర్ ప్రసాద్ (మలేరియా) బి. రాజశేఖర్ (సహకార)సహాధ్యక్షులుగా, ఎస్ కే నజీరుద్దీన్ (జలవనరులు)కార్యదర్శిగా, వ శ్రీనివాస్ (వ్యవసాయశాఖ)కోశాధికారిగా ఎం. శ్రీనివాస్ (పంచాయితీ రాజ్)సంయుక్త కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో ఇదే పదవులు నిర్వహించిన నాయకులు వేర్వేరు జిల్లాలకు బదిలీ కావడంతో ఈ ఎంపిక చేసామన్నారు. రాష్ట్రంలోనే విజయవాడ నగర కార్యవర్గం అత్యధిక సభ్యులతో ఉన్న కార్యావర్గాల్లో ఒకటని వివరించారు. ఈ పదవులకు ఎంపిక చేసిన ఈ నాయకులు గతంలో తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న విజయవాడ వంటి నగరంలో ఎంతోమంది ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఈ నూతన నాయకులపై ఉందన్నారు. జిల్లా కార్యవర్గం ఎంపిక చేసిన ఈ నూతన నాయకత్వం ద్వారా విజయవాడ సంఘం పేరు ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిధ్వనించేలా పనిచేయాలని కోరారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన నేతలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో అప్పగించిన పదవులలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవాడ నగర విభాగ ఎన్జీవో సంఘం పేరు ప్రతిష్టలను ఇనుమడింప చేస్తామన్నారు. తమ సంఘంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమం లో నగర శాఖ మాజీ అధ్యక్షులు జి.నారాయణరావు ,సత్యనారాయణ రాజారావు జె.స్వామి జిల్లా నగర కార్యవర్గ సభ్యులు వివిధ శాఖల ఉద్యోగుల పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు.



చీరాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న పీఎం కొండయ్య యాదవ్ తో తెలంగాణ చెందిన హైకోర్టు న్యాయవాది, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి ఐలబోయిన రమేష్ యాదవ్ తదితరులు....

–చీరాల,మే 11 (వార్తాప్రభ) :

## బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న డాక్టర్ ఏలూరి



**తిరుపతి,మే 11 (వార్తాప్రభ) :** ఆఖరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ఆయన దర్శించుకున్నారు. ఆయన వెంట డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి సహా పలువురు కీలక నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని శ్రీవారిని ప్రార్థించినట్టు చెప్పారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించి ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాగా, నడ్డా వెంట.. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, విష్ణువర్ధన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, డాక్టర్ ఏలూరి ఉన్నారు.

## దళితులు ఏకమై డాక్టర్ బి.వి. జయనాగేశ్వర రెడ్డిని ఆశీర్వదించండి

● టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దావీదు



**ఎమ్మిగనూరు,మే 11 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గ దళితులు ఏకమై టిడిపి కూటమి అభ్యర్థిగా ఎమ్మిగనూరు బరిలో నిలిచిన బివి జయ నాగేశ్వర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని నియోజకవర్గ తెదేపా ఎస్సి సెల్ అధ్యక్షులు హాలహర్వి దావీదు పిలుపునిచ్చారు.శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,దళితులకు న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన వైసీపీ పార్టీ దళితులను నట్టేంట ముంచిందని తెలిపారు. దళితునిని చంపి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు.దళితులను తిరిగి 30 సంవత్సరాల వెనకకి వైసిపి ప్రభుత్వం తీసుకుని వెళ్లిందని దళిత పథకాలను రద్దుచేసి ఆఖరికి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కూడా ప్రభుత్వ పథకాలకు వాడుకున్న దౌర్భాగ్యం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం మరియు దళితులకు న్యాయం జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని అన్నారు.అలాగే దళితులకు మంచి చేసే తెలుగుదేశం పార్టీని గెలించుకుందామని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బివి జయనాగేశ్వర రెడ్డి,ఎంపీ అభ్యర్థి బస్తిపాటి కురువ నాగరాజులకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపించి మన దళితులు సత్తా ఏమిటో వైసిపి ప్రభుత్వానికి చూపిద్దామన్నారు.

## ప్రతి ఓటు కీలకమే: వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు,మే 11 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నియోజకవర్గ ఎన్ డిఏ అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు నియోజకవర్గ పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. పోలింగ్ ఏజెంట్లు పాటించాల్సిన నియమావళి, పోలింగ్ ఏజెంట్స్ తీసుకోవల్సిన జాగ్రత్తలుపై ఏజెంట్లకు ఈటీవీ శ్రీనివాస్ వివరించారు.ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సత్య ప్రభ రాజా మాట్లాడుతూ ప్రతీ ఓటు కీలకమే అన్న విషయం గుర్తుంచుకొని పోలింగ్ ఏజెంట్స్ పని చేయాలి అన్నారు. పోలింగ్ బూత్ లో ఎలాంటి వివాదాలు జరగకుండా, ఓటర్లు ఓటు వినియోగించుకోవడంలో ఏజెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహారించాలి అన్నారు.కార్యక్రమం లో ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాలకు చెందిన పోలింగ్ ఏజెంట్లు నియోజకవర్గ పరిశీలకులు దాసరి సత్యనారాయణ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులు ఒంటరి మహిళల పరిస్థితి ఏమిటి?

**విస్సన్నపేట,మే 11 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ఓటర్ దేవుళ్ళు ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు ఉన్న తెలుగింటి ఆడపడుచులు మహిళలు వారందరికీ ప్రతినెలా 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తమ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలలో చెప్పడం జరిగింది. ఇప్పటికే ఒంటరి మహిళలకు వితంతువులకు మూడు వేల రూపాయలు వైసీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో వారు పింఛన్ల రూపంలో సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో ప్రతినెలా మొదటి తేదీన సూర్యోదయానికి ముందే వేసవికాలం వానాకాలం శీతాకాలం కరోనాకాలం అనే వ్యత్యాసం లేకుండా తలుపుతట్టి వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డబ్బు కళాకారులు హెచ్ఐవి బాధితులు తల సేమియా వ్యాధిగ్రస్తులు పీడితులు కిడ్నీ రోగులు తదితరులకు ప్రేమ ఆప్యాయతలతో అన్న అక్క అవ్వ తాత అని పలకరిస్తూ మరి వేలాది రూపాయలు ఇస్తున్న విషయం సర్వత్రా తెలిసిందే. గతంలో మూడు వేల రూపాయలు అందుకుంటున్న వారికి అదనంగా 1000 రూపాయలు పెరుగుతోందని తెలుస్తోంది. వీటితోపాటు జరుగుతున్న మూడు నెలలకు 3000 రూపాయలు కలిపి 7,000 తమ అధికారంలోకి వస్తే ఇస్తామని చంద్రబాబు నాయుడు చెప్పడం జరిగింది .టిడిపి తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత బస్సు సౌకర్యం, ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు చదువుకుంటే ఆ కుటుంబంలో అంతమందికి 15 వేల రూపాయలు ఇస్తామని, 20 లక్షల మంది ఉద్యోగాలు అందిస్తామని ఉద్యోగం వచ్చేవరకు వారికి 3000 రూపాయలు ప్రతినెలా అందజేత, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఫ్రీ, వివాహ కానుక లక్ష రూపాయలు తదితరాలు ప్రకటించగా వైఎస్ జగన్మోహన రెడ్డి మాత్రం అమ్మ ఒడి పథకమునకు అదనంగా 15 వేల రూపాయలకు 2000, గతంలో ఇచ్చే పింఛను 3000 రూపాయల పింఛను ఐదు సంవత్సరాలలో రెండు విడతలగా పెంచుతూ 500 రూపాయలు అదనం గా ఇస్తామని మూడు లక్షల రూపాయలు డ్వాక్రా అక్కచెల్లెళ్లకు రుణాలు, ఆసరా పథకం 75 వేల నుండి 150000 రూపాయలు వరకు పెంపు, అందరికీ నివేశన స్థలాలు మరియు ఇంటి నిర్మాణాలు కళ్యాణమస్తు షాది తోఫా ప్రకటించిన విధంగా కొనసాగింపు ఓబీసీ నేస్తం కాపు నేస్తం తదితరాలు పెంపు తెలియజేస్తూ తాను ఇవ్వగలిగినవే చెప్పుతున్నానని మీ బిడ్డ గా తాను మేలు చేశాను అనుకుంటేనే తనను దీవించి మరలా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అయితే టిడిపి మేనిఫెస్టోలో వికలాంగులకు 6000 అందించడం గొప్ప విషయం అయినా వైసీపీ ప్రభుత్వం గతంలో పక్షవాత పీడితులకు 5000 రూపాయలు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు కిడ్నీ బాధితులకు పదివేల రూపాయలు అందిస్తూ ఉండటం అందరికీ తెలిసిందే .టిడిపి అధికారంలోకి వస్తే వారి పరిస్థితి ఏమిటి అనేది ఎక్కడా కూడా చెప్పలేదని పలువురు అనుకుంటున్నారు. ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల యుద్ధం ఎంతో ప్రతిష్టాత్మకంగా చరమాంకానికి వచ్చిన దశలో టిడిపి బిజెపి జనసేన ఎన్డీఏ కూటమి ఇండియా కూటమి కాంగ్రెస్ మరియు బీఎస్పీ పార్టీలతో అధికార వైసిపి వీరోచిత పోరాటంలో విజయలక్ష్మి ఎవరిని వరిస్తుందో అనేది పోల్ మేనేజ్మెంట్ లో అనుభవం కలిగిన మేధావుల సారాధ్యంలో చక్రం ఎటు తిరుగుతోంది అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న గా చెప్పుకోవాలి.ఓటరు దేవుళ్ళు తమ ఆశీస్సులు అందించే బ్రహ్మ ముహూర్తం సోమవారం కావడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు . టిడిపి బిజెపి జనసేన ఎన్డీఏ కూటమి అమ్ముల పుదీలో కాంగ్రెస్ పార్టీ రూపంలో ఒకపక్క షర్మిలమ్మ మరోపక్క దివంగత వివేకానంద రెడ్డి బిడ్డ వైఎస్ జగన్ మోహన రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం అనేది నమ్మకానికి అపనమ్మకానికి మధ్య యుద్ధంగా ఈ ఎన్నికలు పరిగణించే పరిస్థితి వస్తుందని 20 19 ఎన్నికల సమయంలో జరిగిన సంఘటనను కుటుంబ తగాదాలను పతాక స్థాయిలో ఐదు సంవత్సరాల తర్వాత ఎన్నికల ముందే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వరకు తీసుకువచ్చిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదని పలువురు పెద్దలు అనుకుంటున్నారు.

# అశేష ప్రజానీకం ఆశీస్సుల మధ్య జయప్రదంగా ముగిసిన వెనిగండ్ల రాము రోడ్ షో ప్రచారం





**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** జననీరాజనాలు.. అశేష ప్రజానీకం ఆశీస్సుల మధ్య ఎన్నికల రోడ్ షో ప్రచారం జయప్రదంగా శుక్రవారం రాత్రితో ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా వంద శాతం ఇంటింటి ప్రచారాన్ని పూర్తి చేసారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబుతో కలిసి రాము ప్రచారం చేపట్టారు. ముగింపు ప్రచారం చేపట్టిన రాముకు, వీధి వీధిన వివిధ రూపాలలో ప్రజానీకం అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న తుగ్లక్ పాలన, గుడివాడలో గడ్డం గ్యాంగ్ అరాచక పాలన మరికొన్ని గంటల్లో భూస్థాపితం అవుతాయన్నారు. గుడివాడ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. కొన్ని గంటల్లోనే మన గుడివాడకు మంచి రోజులను, మనమే సాధించుకోబోతున్నామని అన్నారు. గుడివాడ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని, హృదయపూర్వకంగా ప్రజలకు మాట ఇస్తున్నాను అని అన్నారు. చరిత్రను సృష్టించడంలో, ప్రజలతో భాగస్వామ్యం కావడం నా అదృష్టం అన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలసౌరీలను మరింత భారీ మెజార్టీలతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. రాము ఎన్నికల ప్రచారంలో పలు వార్డుల టిడిపి కమిటీల సభ్యులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా చంటి ఆధ్వర్యంలో :** మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీ ని గ్లాస్ గుర్తుపై ఓటు వేసి, అలాగే గుడివాడ నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి వెనిగండ్ల రాము ని సైకిల్ గుర్తుపై ఓటు వేసిగెలిపించవలసిందిగా కోరుచూ గుడివాడ రూరల్ మండలం, బొమ్ములూరు గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్, సీనియర్ తెలుగుదేశం నాయకులు గుత్త శివరామకృష్ణ (చంటి) గ్రామస్తులతో కలిసి ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ ప్రచారంలో జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు టిడిపి నవీన్ రాజు లింగం బాబ్జి మరియు బుర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర.. ప్రలోభాలకు ఎర..!

● ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రచారం ● గెలుపు కోసం అభ్యర్థులు కసరత్తు
● ప్రలోభాల ప్రక్రియ ప్రారంభం ● విజయం పై ఎవరి ధీమా వారిదే...!






ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసిన వైసీపీ, ఎన్డీఏ కూటమి, కాంగ్రెస్,ఇతర రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర్య అభ్యర్థులు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు.ప్రభుత్వ వ్యతిరేకతను కూడగట్టుకొని వైసీపీ కి చెక్ పెట్టాలని ప్రతిపక్ష ఎన్డీఏ కూటమి పావులు కదుపుతున్నాయి.తమ పార్టీకి ఏ మాత్రం ఆదరణ తగ్గలేదని నిరూపించుకునేందుకు మరోవైపు అధికార వైసీపీ వ్యూహాలు రచించింది. దీంతో ఎమ్మెల్యే ఎన్నికలు ఉత్కంఠగా మారాయి.




**మైలవరం,మే 11 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు రేపు పోలింగ్ జరగనుంది. మైలవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సర్నాల తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొర్రా కిరణ్, ఇతర రాజకీయ పార్టీల నుంచి అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం 12 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలో పార్లమెంట్ అభ్యర్థులుగా వైసీపీ నుంచి కేశినేని శ్రీనివాసరావు (నాని),ఎన్డీఏ కూటమి నుంచి కేశినేని శివనాథ్ (చిన్ని), కాంగ్రెస్ పార్టీ నుంచి ఇండియా కూటమి బలపరిచిన వల్లూరు భార్గవ్ లు పోటీ చేస్తున్నారు. 18 ఏప్రిల్ 2024 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ఘట్టం పూర్తి కాగా నాటి నుంచి ఈ నెల 11వ తేదీ వం-కు అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. 11వ తేదీ సాయంత్రం ఎన్నికల ప్రచారానికి తెరపడింది. 13వ తేదీ పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అభ్యర్థులు గెలుపు కోసం కసరత్తు చేస్తున్నారు. ఎవరికి వారు గెలుపు కోసం ప్రలోభాల కు శ్రీకారం చుట్టారు. విజయంపై ఎవరికి వారే ధీమాగా ఉన్నారు.జూన్ 4వ తేదీన ఏ రాజకీయ పార్టీ జెండా ఎగురుతుందో నని మైలవరం నియోజకవర్గ ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఎవరిని అదృష్టం వరిస్తుందో....జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే....!

# రాహుల్ గాంధీ ప్రధాని ఐతే.. రాష్ట్రంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి..

● గుడివాడ రూరల్ మండలం తమిరశ గ్రామంలో వడ్డాది రాజేష్ ఎన్నికల ప్రచారం..



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** రాహుల్ గాంధీ ప్రధాని అయితే దేశంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయనీ గుడివాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డాది గోవిందరావు (రాజేష్) తెలియజేసారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా తమిరిశ గ్రామంలో రాజేష్ మాట్లాడుతూ ఈ గ్రామంతో తనకు ఎంతో అనుబంధం ఉందని, ముఖ్యంగా ఈ గ్రామంలో చాలా మంది పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరిగిందని, అలాగే ఆర్థికంగా వెనుకబడిన వారికి బ్యాంకు ద్వారా లోన్ చేయడం జరిగింది అని తెలిపారు. నియోజక వర్గంలో ఏ ఎంఎల్ఏ చెయ్యలేని పనులు నేను చెయ్యగలను.. ఎన్నికల తర్వాత మళ్ళీ వచ్చి గ్రామ ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు జరిగేలా చేస్తా అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మేనిఫెస్టో లో పేద బడుగు వర్గాల కోసం అద్భుతమైన సంక్షేమ పథకాలు ఉన్నాయి.. అవి దేశమంతా అందరికీ ఒకేలాగా అమలు అవుతాయి అన్నారు, అలాగే పేద మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. గ్రామ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని గుడివాడ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డాది గోవిందరావుని మరియు మచిలీపట్నం ఎంపి అభ్యర్థి గోల్లు కృష్ణని అత్యున్నత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వడ్డాది శివకృష్ణ, కాంగ్రెస్ నాయకులు కోలా ప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు కోసం రాజకీయాల్లోకి వచ్చా

● కూటమి అభ్యర్థులను గెలిపించండి ● వారాహి సభలో పవన్



**కాకినాడ,మే 11 (వార్తాప్రభ) :** యువత భవిష్యత్తు కోసం రాజకోయాలలోకి వచ్చానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అధికార వైసీపీ చేస్తున్న అక్రమాలను గమనించాలని కోరారు. శనివారం కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో వారాహి యాత్ర బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభలో పవన్ కళ్యాణ్ హాజరై జనసేన, బీజేపీ, టీడీపీలతోపాటు కాకినాడ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రశాంత కాకినాడ నగరంలో అశాంతి రాజ్యమేలుతుందన్నారు. కాకినాడ నగరంలో భూకబ్జాలు, అక్రమాలు, అన్యాయలు పెరిగిపోయాయని అలాగే యువత గంజాయి మద్యంకు బానిసగా మారి యువత పెడదోవ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో ప్రతి ఒక్క యువత భగత్ సింగ్, చేగువేరా లను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. కాకినాడలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కూటమి అధికారంలోకి వస్తే అవన్నీ యధా స్థితిలోకి వచ్చి అక్రమార్కులను అక్కడి నుంచి వెళ్ళగొట్టేలా చేస్తానని హామీ ఇచ్చారు. కాకినాడలో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మత్స్యకారులను, తనను అవహేళన చేస్తూ మాట్లాడినా తాను ఏమీ అనలేదన్నారు. అటువంటి వ్యాఖ్యలకు సరైన సమాధానం కాకినాడ ప్రజలు చెప్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు. కూటమి ద్వారా అభివృద్ధి సాధ్యమని అందుకే తాను మూడు పార్టీలతో రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం కలిసినట్లు చెప్పారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి, కాకినాడలో ద్వారపూడి అక్రమాలకు ఇక్కడి నుంచే ముగింపు పలకాలని కోరారు. ఈ సందర్భంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లో ఏర్పాటు చేసిన వారాహి సభకు కాకినాడ నలుమూలల నుండి భారీగా జనం హాజరయ్యారు. పవన్ ఇచ్చిన ప్రసంగం వాళ్లలో చైతన్యాన్ని నింపాయి. పవన్ వ్యాఖ్యలు వారిలో మరింత ఉత్సాహం తెచ్చాయి. తంగెళ్ల, పంతం, వనమాడిలను గెలిపించాలని పవన్ కోరారు. ఈ వారాహి సభలో కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థి వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) ఇంకా కూటమి నాయకులు తోట సుధీర్, తుమ్మల బాబు, గట్టి సత్యనారాయణ, నురుకుర్తి వెంకటేశ్వరరావు,సుంకర పావని, బి పృథ్వీరాజ్, హైపర్ ఆది, జానీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడివాడ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** విజయోత్సవ ర్యాలీని తలిపించేలా గుడివాడ పుర వీధుల్లో ఎన్డీఏ పార్టీల శ్రేణులు, ప్రజానీకం వేలాదిగా తరలిరాగ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పార్టీ శ్రేణులతో కలిసి వెనిగండ్ల రాము ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏలూరు రోడ్ లోని ప్రజా వేదిక (టిడిపి కార్యాలయం) వద్ద ప్రారంభమైన ర్యాలీ–నెహ్రూ చౌక్, కోగంటి రాజ బాపయ్య చౌక్, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు, బేతవోలు కొత్త బ్రిడ్జి మీదుగా ఓవర్ బ్రిడ్జ్, ఏజికే స్కూల్ సెంటర్, బస్టాండ్, ఓల్డ్ బైపాస్ రోడ్డు, ముబారక్ సెంటర్, మార్కెట్ సెంటర్ల మీదుగా తిరిగి ప్రజా వేదిక వద్దకు చేరుకుంది. ఎన్నికల చివరి ర్యాలీలో గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్య క్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్య చౌదరి, గుడివాడ పరిధిలోని వార్డుల టిడిపి కమిటీ సభ్యులు, నియోజకవర్గం పరిధిలోని గ్రామాల టిడిపి కమిటీ సభ్యులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై ఈసీకి వైసీపీ బృందం ఫిర్యాదు



**అమరావతి, మే 11 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కించపరుస్తూ.. టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న దిగజారుడు విమర్శలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని వైసీపీ బృందం కోరింది. ఈ మేరకు శనివారం వెలగపూడి సచివాలయం నందు సీఈవో ముఖేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదునందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుంచి ముగిసే వరకు చంద్రబాబు వాడిన భాష జుగుప్సాకరమని మల్లాది విష్ణు అన్నారు. సంస్కార హీనంగా బహిరంగ సభలలో ఆయన మాట్లాడిన మాటలను ప్రతిఒక్కరూ అసహ్యించుకుంటున్నారన్నారు. తాజాగా విశాఖపట్నం, ఒంగోలు, ఉండి, ఏలూరు బహిరంగ సభలలోనూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆయన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదును అందజేసినట్లు తెలిపారు. అలాగే పల్నాడు, ప్రకాశం, ఏలూరు జిల్లాల వైసీపీ అభ్యర్థులపై చెడుగా కథనాలు ప్రచురించిన ఎల్లోమీడియా(ఈనాడు)పైనా ఈసీకి ఫిర్యాదును అందించడం జరిగిందన్నారు. వీటన్నింటినీ తెలుగుదేశం పెయిడ్ వార్తలుగా పరిగణించవలసిందిగా ఎన్నికల సంఘాన్ని కోరినట్లు తెలిపారు. ఓటమి భయంతో ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రిపైన కూటమి నేతలు ముప్పేట దాడి చేస్తున్నారని.. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలతో రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కనుమరుగు కావడం ఖాయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట నవరత్నాల కార్యక్రమం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, వైసీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, వైసీపీ లీగల్ సెల్ సభ్యులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

# విజయమ్మ సపోర్ట్ షర్మిల కే




**కడప, మే 11 (వార్తాప్రభ) :** వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసులెవరో ఆయన సతీమణి విజయమ్మ తేల్చేశారా..? వైఎస్ ముద్దుబిడ్డ షర్మిలను గెలిపించాలని ఆమె కోరారు. ఈ మేరకు వీడియో సందేశాన్ని విజయమ్మ విడుదల చేశారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్?, కాంగ్రెస్? పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల... వీరిద్దరిలో వైఎస్? రాజశేఖర్? రెడ్డి రాజకీయ వారసులు ఎవరు? వైఎస్ మరణాంతరం ఇద్దరూ ఒకేసారి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. కాంగ్రెస్?తో విభేదించి జగన్? కొత్త పార్టీ పెట్టినా ఎన్నికల ప్రచారంలో షర్మిల పాత్ర అంతా ఇంతా కాదు. అన్నాచెల్లెళ్లిద్దరూ తమదైన శైలిలో ప్రసంగించి ప్రజలను ఆకట్టుకున్నారు. 'జగనన్న విడిచిన బాణాన్ని' అంటూ షర్మిల చెప్పిన మాటలు ఇప్పటికీ గుర్తే. అదే విధంగా 'నా అక్క చెల్లెమ్మలు' అంటూ ప్రసంగించే జగన్?కు వ్యతిరేకంగా స్వయంగా ఆయన చెల్లెలు షర్మిల, సునీత మాట్లాడడం తాజా రాజకీయాల్లో పెను చర్చకు దారితీసింది. ఇదిలా ఉంటే వైఎస్ రాజశేఖర్? రెడ్డి రాజకీయ వారసులు ఎవరు అనే అంశంలో స్వయంగా ఆయన సతీమణి విజయమ్మ స్పష్టత నిచ్చారు. రాజశేఖర్? రెడ్డి అభిమానులు ఎవరిని గెలిపించాలో కూడా చెప్తూ వారసురాలిని తేల్చేశారు. ఒక వైపు కుమారుడు, మరో వైపు కుమార్తె. అన్నాచెల్లెళ్ల రాజకీయ పోరు, పరస్పర విమర్శల జోలికి వెళ్లకుండా విజయమ్మ దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కొన్నాళ్లుగా అమెరికాలో షర్మిల కుమారుడు రాజారెడ్డి వద్ద ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా, తాజాగా ఆమె ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వైఎస్ ముద్దు బిడ్డ ఎవరో, వైఎస్? అభిమానులు ఎవరికి ఓటు వేసి గెలిపించాలో తేల్చిచెప్పారు. కడప ఓటర్లు షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరడం రాజకీయ వారసత్వాన్ని ప్రకటించినట్లే అని విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఇంతకీ విజయమ్మ ఏమన్నారంటే!** "రాజశేఖర్?రెడ్డి గారిని అభిమానించే వారికి, రాజశేఖర్? రెడ్డి గారిని ప్రేమించే వారికి, యావత్? కడప లోక్?సభ నియోజకవర్గ ప్రజలందరికీ నా విన్నపం. రాజశేఖర్? రెడ్డి గారిని ఏ విధంగా అభిమానించారో!, ఏ విధంగా అక్కున చేర్చుకున్నారో!, ఏ విధంగా నిలబెట్టుకున్నారో ఆయన కూడా ఆయన ఊపిరున్నంత వరకు ప్రజా సేవకే అంకితమయ్యారు. ప్రజా సేవ చేస్తూనే ఆయన చనిపోయారు. ఈ రోజు ఆయన ముద్దు బిడ్డ షర్మిలమ్మ పార్లమెంట్? ఎన్నికల్లో పోటీ చేస్తాఉంది. ఆ బిడ్డను ఆశీర్వదించమని, పార్లమెంట్?కు పంపమని, తండ్రిలాగే సేవ చేసుకునే అవకాశాన్ని ఇవ్వమని మీ అందరినీ ప్రార్థిస్తున్నాను. – వైఎస్ విజయమ్మ

# ఇక నా జీవితామంతా గుడివాడ ప్రజలతోనే.. గుడివాడను అభివృద్ధి చేసుకోవడమే నా జీవితాశయం

● విలేకరుల సమావేశంలో కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము..



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** ఎవరైతే మన గుడివాడను మారుస్తారో వారికే ఓటు వేసి గెలిపించండి అని గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. మీరు ఊహించిన దాని కంటే గుడివాడను అభివృద్ధి చేసి తీరతాను అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నేతలతో కలిసి గుడివాడ టిడిపి కార్యాలయంలో వెనిగండ్ల రాము విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ చరిత్ర కలిగిన గుడివాడ పరిస్థితులు చూస్తుంటే చాలా బాధగా ఉందని అన్నారు. గంటసేపు వర్షానికే ప్రజలు పడుతున్న అగచాట్లు, దారుణంగా ఉన్నాయి. ముఖ్యంగా త్రాగునీటి కష్టాలు చూస్తుంటే ఎంతో బాధగా ఉందన్నారు. ఏడాదిలో రెండు రోజులు అధికారులతో రివ్యూ చేస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవన్నారు. కొడాలి నాని రాజకీయాలకు గుడివాడలో 20ఏళ్ల పాటు ఒక తరం మొత్తం నష్టపోయిందన్నారు. గుడివాడలో ఉన్న...కొద్దిపాటి అభివృద్ధి ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషి ఫలితమే అన్నారు. కష్టపడి సంపాదించి, పన్నులు కట్టిన సొమ్ముతోనే ప్రజలకు సేవ చేశానన్నారు. అధికారంలో లేకపోయినా నేను చేసిన కార్యక్రమాల్లో, పదో వంతు కూడా చేయలేకపోయాడు అని విమర్శించారు. ఇక నా జీవితమంతా గుడివాడ ప్రజలతోనే నని, గుడివాడ అభివృద్ధి చేసుకోవడమే నా జీవితాశయం అన్నారు. ప్రజలు మాటలు కాదు అభివృద్ధి కోరుకుంటున్నారు, నాని వల్ల ఏం కాదని ప్రజలు అభిప్రాయానికి వచ్చారు. ఈసారి మార్పు రాకుంటే, ఇక గుడివాడ సంగతి అంతే, గుడివాడను బాగు చేసుకోవడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మీడియా ముందుకు మాజీ సీఎం కేసీఆర్ : సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,మే 11 (వార్తాప్రభ) :** అవకాశం వస్తే వంద శాతం ప్రధాని రేసులో ఉంటాను అని బీఆర్ఎస్ అధినేత, కేసీఆర్ స్పష్టం చేశారు. వచ్చే సెషన్‌లో కేసీఆర్ ప్రళయ గర్జన చూస్తారని కేసీ ఆర్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. వచ్చే అసెంబ్లీలో కేసీఆర్ ప్రళయ గర్జన చూస్తారు. డెఫినెట్‌గా చూస్తరు. అవ కాశం వస్తే వంద శాతం ప్రధాని రేసులో ఉంటాను. అవకాశం వస్తే ఎవరైనా ఉండరా..? నేను అంత అమాయకుడినా..? అవకాశం రావాల్నే కానీ.. తప్పకుండా రేసులో ఉంటాను. పార్లమెంటరీ పార్టీ లీడర్ సురేశ్ కాబోతున్నారు. చైర్మన్‌కు నేను రేపు లెటర్ ఇష్యూ చేస్తున్నాను. సురేశ్ ఈజ్ మెయిన్ ప్లేయర్ ఇన్ ఢిల్లీ అని కేసీఆర్ పేర్కొన్నా రు.మా పార్టీలోకే కాంగ్రెసోళ్లు రాబోతున్నారు..ఒక రోజు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నీ దొడ్లే ఎంత మంది ఉంటా రో చూడు అని అన్నారు. ఏం కాలేదు. ఇది కూడా అంతే ఉంది. ఈయననే బీజేపీలోకి జంపు కొడుతురాని కాంగ్రెస్ పార్టీలో అనుమానాలు ఉన్నాయి. ఓటుకు నోటు కేసులో ఆయన తప్పించుకోలేరు. కాబట్టి కిందమీద అయితే కేసులు తప్పించుకునేందుకు బీజేపీలోకి వెళ్తాడని అనుకుంటున్నారు. మా పార్టీలోకే కాంగ్రెసోళ్లు రాబోతున్నారు. నన్ను ఎవరూ డైరెక్ట్ అడగలేదు. మా పార్టీలో ఉన్న ముఖ్యు లను కాంగ్రెస్ పార్టీలో ఉన్న ముఖ్యులు కన్సల్ట్ అవు తున్నారు. 26 నుంచి 33 మంది ఎమ్మె ల్యేలం రెడీగా ఉన్నాం. ఇద్దరం కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దాం అని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఏం జరగబోతదో చూద్దాం అని కేసీఆర్ అన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188